ప్రజాశక్తి

బుధవారం 9 జూలై 2025 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా



సమీక్షలో మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర

పేదరిక నిర్మూలనకే పి-4

సమీక్షలో మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యంలో భాగంగా పీపుల్, పబ్లిక్, ప్రైవేట్, పార్ట్నర్షిప్ (పి 4) విధానం ద్వారా పేదల సంక్షేమాభివద్ధికి కషి చేస్తున్నామని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీతో కలిసి పి-4 కార్యక్రమం అమలుపై సమీక్షించారు. పట్టణ, గ్రామ సచివాలయ సిబ్బంది, అధికారులు, పార్టీ నాయకులు తదితరులతో సమావేశమై చర్చించారు. పి-4 కార్యక్రమ ఉద్దేశాన్ని వివరించి, సలహాలు, సూచనలు కోరారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ మెరుగైన సమాజ నిర్మాణం కోసం ఈ పథకాన్ని రూపకల్పన చేసినట్లు చెప్పారు. జీవితంలో ఉన్నతంగా స్థిరపడిన వ్యక్తుల సహకారంతో దిగువ కుటుంబాలను పైకి తీసుకురావాలన్నదే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమన్నారు. తద్వారా 2029 నాటికి సమాజంలో పేదరికాన్ని జీరో స్థాయికి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ ప్రణాళిక ద్వారా పేదరిక నిర్మూలన, సమాజాభివద్ధికి, మౌలిక సదుపాయాలు, విద్య, వైద్యం సౌకర్యాలు అందించేందుకు వీలవుతుందన్నారు. పి-4 పథకం సమాజంలోని అగ్రశ్రేణి 10 శాతం ధనవంతులను ప్రోత్సహించి, దిగువన ఉన్న 20 శాతం పేదలను దత్తత తీసుకొని వారికి మద్దతు ఇచ్చేలా చేస్తుందన్నారు. ధనవంతులు మార్గదర్శకులుగా వ్యవహరిస్తూ దిగువన ఉన్న బంగారు కుటుంబాలకు చేయూతనందించేలా చేస్తుందన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 19 లక్షల 17 వేల 151 బంగారు కుటుంబాలు గుర్తించామని, వీటిలో లక్షా 64 వేల 546 బంగారు కుటుంబాలను 10,343 మంది మార్గదర్శకులు దత్తత తీసుకున్నారని చెప్పారు. కష్ణాజిల్లాలో 68,948 బంగారు కుటుంబాలను గుర్తించగా, అందులో 2,723 బంగారు కుటుంబాలను 3,44 మంది మార్గదర్శకులు దత్తత తీసుకున్నారని తెలిపారు. మచిలీపట్నం నియోజకవర్గంలో 9,778 బంగారు కుటుంబాలను గుర్తించగా, 398 కుటుంబాలను 106 మంది మార్గదర్శకులు దత్తత తీసుకున్నారని మంత్రి తెలిపారు. నియోజకవర్గంలో 76 గ్రామ

సార్వత్రిక సమ్మెకు సన్నద్ధం

- నేడు ప్రదర్శనలు, బహిరంగ సభలు
- విజయవంతం కోసం రెండు నెలలుగా విస్తృత ప్రచారం
- నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా పోరాటం

విజయవాడ : దేశ వ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో బుధవారం జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేసేందుకు ఆయా సంఘాలు సన్నద్ధమయ్యాయి. వామపక్షాలతోపాటు వివిధ రాజకీయపార్టీలు, కార్మిక సంఘాలు ఈ సమ్మెకు సంఘీభావం ప్రకటించాయి. కార్మికుల హక్కులను కాలరాస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న కార్మిక, రైతు వ్యతిరేక విధానాలు, నిర్ణయాలకు నిరసనగా ఈ సమ్మె జరగనుంది. కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కార్మికులు, కౌలు రైతులు ఈ సమ్మెలో పాల్గొననున్నారు. 50 ఏళ్ల క్రితం కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాల స్థానంలో కేంద్రంలోని ఎన్‌డిఎ తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఎంతో కాలం పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానానికి స్వస్తి పలుకుతూ కేంద్రం నాలుగు లేబర్ కోడ్‌లను రూపొందించింది. ప్రధానంగా కార్మికుల పనిగంటలపై ఎటువంటి నియంత్రణ ఉండదు. సంస్థ యజమాని ఎన్ని గంటలు పనిచేయాలంటే అన్ని గంటలు పనిచేసేలా నూతన చట్టాలలో కేంద్ర ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఇప్పటికే చాలా సంస్థల్లో 12 గంటల పనివిధానం పరోక్షంగా అమలు చేస్తున్నారు. కేంద్రం రూపొందించిన చట్టాలకు అనుగుణంగా సంస్థల్లోపనిచేసే వారు 12 గంటలు పనిచేయాలని నిర్దేశిస్తూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు విడుదల చేసింది. దేశంలో ఏ రాష్ట్రంలో జారీ చేయని ఉత్తర్వులను కూటమి ప్రభుత్వం జారీ చేయడంపై కార్మిక సంఘాలు మండిపడుతున్నాయి. అలాగే నాలుగు లేబర్ కోడ్‌లలో సమ్మె చేసే హక్కులను కూడా తొలగించారు. సమ్మెకు పిలుపు ఇవ్వాలంటే పలు ఆంక్షలతో కూడిన నిబంధనలు విధించారు. అలాగే సంస్థలు, ఫ్యాక్టరీలలో కార్మికులు యూనియన్ ఏర్పాటు చేయాలంటే గతంలో ఏడుగురు కార్మికులు ఉంటే సరిపోయేది. ఇప్పుడు ఈ సంఖ్యను 100కి పెంచారు. సంఘంలో 100 కార్మికులు ఉంటేనే గుర్తింపును ఇస్తారు. అలాగే కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం ద్వారా రిజర్వేషన్లు కార్మికులు కోల్పోతున్నారు. ఇప్పటికే కీలకమైన ఎల్ఐసి, జిఐసి వంటి సంస్థలను కూడా ప్రైవేటీకరణకు కేంద్రం పచ్చజెండా ఊపింది. కార్పొరేట్ సంస్థలను ప్రోత్సహించడం, కేంద్ర ప్రభుత్వం సంస్థలను నిర్వీర్యం చేయడం ద్వారా ఉద్యోగ భద్రతను కోల్పోతున్నారు. అలాగే వివిధ తరగతులకు ఉన్న రిజర్వేషన్లు కూడా కోల్పోతున్నారని ఆయా కార్మిక సంఘులు చెబుతున్నాయి. అలాగే కనీస వేతనాల అమలుకు కూడా అవకాశం ఉండదు. కార్మికులకు కనీస వేతనాలు రూ.26 వేలు ఇవ్వాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును సైతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం లేదు. అలాగే రైతాంగానికి సంబంధించి గత కొన్నేళ్లుగా గిట్టుబాటు ధరలు అసలు లభించడంలేదు. ఈ నేపథ్యంలో నల్లచట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీ సరిహద్దులో ఉద్యమం చేసిన రైతులు స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని, కనీస మద్ధతు ధరల చట్టం చేయాలని, చట్టం అమలుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లను అంగీకరించిన కేంద్ర ప్రభుత్వం ఆచరణలో అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టలేదు. మరో వైపు ఉపాధి హామీ చట్టం అమలుకు సంబంధించి వేతనం రోజుకు రూ.600 ఇవ్వాలని, పనిదినాలు 200 వరకు అమలు చేయాలని వ్యవసాయ కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. అయితే కేంద్రం ఈ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి ప్రయత్నిస్తుందని వ్యవసాయ కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. అలాగే ధరల పెరుగుదల, దేశంలో పెచ్చరిల్లుతున్న మతోన్మాద జాడ్యంకు వ్యతిరేకంగా వామపక్షాలు, ప్రజా సంఘాలు, కార్మికులు, రైతులు ఉద్యమించనున్నారు. సమ్మె విజయవంతం కోసం ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో కార్మిక, రైతు సంఘాలు గత రెండునెలలుగా విస్తృత ప్రచారం నిర్వహించాయి. సభలు, సమావేశాలు, ర్యాలీలు, కరపత్రాల పంపిణీ, మైక్ ప్రచారం, తదితర రూపాల్లో ప్రచారం సాగించాయి. మండలాలు, పట్టణ ప్రాంతాల్లో ఆయా సంస్థలు, కార్యాలయాలు, ఫ్యాక్టరీలలో సమ్మె నోటీసులు అందచేశారు. కార్మిక సంఘాల సాధారణ సమావేశాలు నిర్వహించి సమ్మె విజయవంతం చేయాలని తీర్మానం చేశారు. సమ్మెలో భాగంగా బుధవారం అన్ని మండలాలు, పట్టణాల్లో ర్యాలీలు నిర్వహించాలని కార్మిక, రైతు సంఘాలు పిలుపునిచ్చాయి.

నేడు రథం సెంటర్ నుంచి భారీ ర్యాలీ

సార్వత్రిక సమ్మెలో భాగంగా కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యాన బుధవారం ఉదయం 9 గంటలకు విజయవాడ వన్‌టౌన్ రథం సెంటర్ నుంచి భారీ ప్రదర్శన జరుగుతుంది. కార్మిక, కర్షక, రైతు, యువజన, విద్యార్థి, మహిళా, కౌలు రైతులు, వ్యవసాయ కార్మిక, వత్తి సంఘాల సంయుక్త ఆధ్వర్యాన చేపట్టిన ఈ ప్రదర్శన లోబ్రిడ్జి ఏలూరు రోడ్డు మీదగా లెనిన్ సెంటర్ వరకు సాగుతుంది. అనంతరం లెనిన్ సెంటరులో బహిరంగ సభ జరుగుతుంది.

278 బంగారు కుటుంబాల దత్తతకు రెడ్‌క్రాస్ సిద్ధం

కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ

పేదరికం నిర్మూలన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా ప్రారంభించిన పీ4 విధానంలో రెడ్‌క్రాస్ ఎన్‌టీఆర్ జిల్లా కమిటీ 278 బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేందుకు ముందుకొచ్చిందని, ఈస్ఫూర్తితో మరిన్ని పారిశ్రామిక సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ఎన్నారైలు తదితరులు బహత్తర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. రాజరాజేశ్వరిపేటకు చెందిన 278 కుటుంబాలను దత్తత తీసుకొని ఆ కుటుంబాల ఉన్నతికి మార్గదర్శిగా వ్యవహరిస్తామని, సుసంపన్న, ఆరోగ్య, ఆనంద ఆంధ్ర సాకారానికి కషిచేస్తామంటూ ప్రతిజ్ఞా పత్రాన్ని రెడ్‌క్రాస్ జిల్లా కమిటీ చైర్మన్ డాక్టర్ జి.సమరం...కమిటీ సభ్యులతో కలిసి మంగళవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశకు అందజేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బంగారు కుటుంబాలకు బాసటగా నిలిచేందుకు రెడ్‌క్రాస్ ముందుకు రావడం, దీనిపై స్పందించడం ఎంతో ఆనందాన్ని ఇస్తోందని పేర్కొన్నారు. పేదరికం లేని సమాజ నిర్మాణానికి ఓ మంచి అడుగు వేసి ఏకంగా 278 బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్న రెడ్‌క్రాస్‌కు అభినందనలు తెలిపారు. పీ4 విధానం అమల్లో జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఒక సచివాలయం పరిధిలోని అన్ని బంగారు కుటుంబాలను లేదంటే ఒక మొత్తం మండలాన్ని కూడా దత్తత తీసుకోవచ్చని పేర్కొన్నారు. జిల్లాలో 86 వేల బంగారు కుటుంబాలు ఉన్నాయని, ఇప్పటికే 400 మందికి పైగా మార్గదర్శులు ముందుకొచ్చారని తెలిపారు. ఈకార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా కమిటీ వైస్ చైర్మన్ డాక్టర్ వెలగా జోషి, కార్యదర్శి ఇ.చిట్టిబాబు పాల్గొన్నారు.



కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశకు ప్రతిజ్ఞా పత్రాన్ని అందిస్తున్న రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ జి.సమరం, వైస్ చైర్మన్ డాక్టర్ వెలగా జోషి, కార్యదర్శి ఇ.చిట్టిబాబు

పేదరిక నిర్మూలనకే పి 4

(మొదటి పేజీ తరువాయి)

వార్డు సచివాలయాలు ఉన్నాయని, డివిజన్ ఇన్చార్జిల సహకారంతో సిబ్బంది తమ పరిధిలో ఉన్న మార్గదర్శకులను గుర్తించాలని, ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశాన్ని వారికి వివరించి ప్రోత్సహించాలని సూచించారు. కలెక్టర్ డికె బాలాజీ మాట్లాడుతూ సమాజంలోని పేదరికాన్ని రూపుమాపేందుకు ప్రభుత్వాలు అనేక పథకాలు ప్రవేశపెట్టినప్పటికీ పూర్తిస్థాయిలో నిర్మూలన కాలేదని, అయితే ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం సమాజంలోని పేదరికాన్ని జీరో స్థాయికి తీసుకురావాలనే లక్ష్యంతో పి 4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. ఈ సమావేశంలో జడ్పీ డిప్యూటీ సీఈవో ఆనంద్ కుమార్, మచిలీపట్నం నియోజకవర్గ ప్రత్యేక అధికారి, మార్కెటింగ్ ఏడి ఎల్.నిత్యానంద, మండల ప్రత్యేక అధికారి, పౌరసరఫరాల సంస్థ డిఎం శివరాం ప్రసాద్, నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, సహాయ మున్సిపల్ కమిషనర్ గోపాలరావు, తహశీల్దార్ మధుసూదనరావు, మచిలీపట్నం మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచే నాని, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు గొర్రెపాటి గోపీచంద్, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియాలో పోస్టు పెట్టినందుకు

జర్నలిస్టు రామారావుపై ఫిర్యాదు

స్టేషన్‌కు తరలించి గంటలకొద్దీ విచారించిన పోలీసులు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం, జి.కొండూరు, మైలవరం : మైలవరం నియోజకవర్గంలో అక్రమ మట్టి, గ్రావెల్ తవ్వకాలపై ఓ పత్రికలో వచ్చిన కథనానికి తన అభిప్రాయాన్ని జోడించి సోషల్ మీడియాలో పోస్టు చేసినందుకు ఎన్‌టిఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంనకు చెందిన సీనియర్ జర్నలిస్టు వెలమా రామారావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం మైలవరం స్టేషన్‌కు తీసుకెళ్లి విచారించారు. సోషల్ మీడియాలో పోస్టుచేసిన కథనంపై కొందరు మైలవరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో మధ్యాహ్న సమయంలో పోలీసులు ఇబ్రహీంపట్నంలోని రామారావు నివాసానికి వచ్చి విచారణ పేరుతో స్టేషన్‌కు తీసుకెళ్లారు. ముందుగా ఆయన వద్ద నుండి సెల్‌ఫోన్‌ను తీసుకున్నారు. ఒంటిగంట నుండి రాత్రి 9 గంటల వరకు పోలీస్‌స్టేషన్లోనే ఉంచారు. విచారణ పేరుతో పలు ప్రశ్నలు సంధించారు. రాత్రి 9 గంటల సమయంలో స్టేషన్ నుండి పంపివేశారు. రామారావు ఓ ప్రముఖ దినపత్రికలో 18 ఏళ్లుగా జర్నలిస్టుగా ఉన్నారు.

డయాలసిస్ పేషెంట్‌నని చెప్పినా వినలేదు : రామారావు

కిడ్నీ వ్యాధి కారణంగా తాను ఆరేళ్ల నుండి డయాలసిస్ చేయించుకుంటున్నానని చెప్పినా పోలీసులు వినలేదని జర్నలిస్టు రామారావు వాపోయారు. తనకు సోమవారమే డయాలిసిస్ జరిగిందని, బాగా నీరసంగా ఉందని, భోజనం చేసే అవకాశమైనా ఇవ్వాలని ప్రాధేయపడినా పట్టించుకోలేదని పేర్కొన్నారు.

పదవ తరగతి సర్టిఫికెట్స్ పోయినవి

ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ రూరల్ మండలం, జక్కంపూడి గ్రామపంచాయతీ లో నివసిస్తున్న రత్నావత్ సరిత సింగ్ తండ్రి తుఫాన్ సింగ్ సంబంధించిన ఒరిజినల్ పదవ తరగతి సర్టిఫికెట్స్ పోయినవి. రోల్ నెంబర్ 2413020114 గల ఒరిజినల్ మార్క్ లిస్ట్, ఒరిజినల్ ట్రాన్స్ఫర్ సిర్టిఫికెట్స్ ఇంటి వద్ద నుండి 29/06/2025 నా జిరాక్స్ నిమిత్తం చిట్టినగర్ సెంటర్ కు వెళ్ళు మార్గం మధ్యలో సర్టిఫికెట్స్ ఉన్న సంచి పోయినది. సదరు ఒరిజినల్ సర్టిఫికెట్స్ ఎవరికైనా దొరికిన యడల 6305053640 ఈ నెంబర్ కు తెలియజేయగలరు.

IN THE COURT OF THE X Addl. DISTRICT JUDGE KRISHNA :: AT MACHILIPATNAM
G.W.O.P.No. :: 46/2025
(In the matter of the minors Kolluru Yaswanth Naga Vinayak, ala 14 years and Kolluru Guna Naga Sai, a/a 6 years, being minors, rep. by paternal grand mother Kolluru Parvathi, Petitioner herein)

Between :
Kolluru Parvathi .... Petitioner
AND
Vallabhapurapu Sri Manthini
..... Respondent

పై నెంబరు ఓ.పి.లో మైనర్లు అయిన 1) కొల్లు యశ్వంత్ నాగ వినాయక్ 2) కొల్లు గుణనాగసాయిలకు గార్డియన్‌గా ఏర్పాటు చేసి ధృవీకరించమని కోరుచూ పిటీషనర్ పై కోర్టులో పై పిటీషన్‌ను దాఖలు చేసివున్నారు. కావున సదరు పిటీషన్‌పై ఎవరికైనా అభ్యంతరాలు ఉన్న యెడల ది. 18-7-2025న పై కోర్టువారి ఎదుట ఉదయం 10-30 ని॥లకు హాజరై మీకు గల ఆక్షేపనలు తెలుపుకొనగలరు. లేని యెడల పరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించ బడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

'A' schedule:
1) Fixed deposit of Rs.2,50,000/- with A/c No.034613020000087 stands in the name of Kolluru Guna Naga Sai.
2) Fixed deposit of Rs.1,00,000/- stands in the name of Kolluru Yaswanth Naga Vinayak with A/c No.034613020000030.
3) Fixed deposit of Rs.1,00,000/- stands in the name of Kolluru Guna Naga Sai with A/c No.034613020000031.
4) Fixed deposit of Rs.2,50,000/- stands in the name of Kolluru Yaswanth Naga Vinayak in Union Bank of India with A/c No.034613020000087, dt.20.1.2023.
5) Fixed deposit receipt for Rs.50,000/- stands in the name of Kolluru Yaswanth Naga Vinayak, in LIC Employees Co-operative Bank Ltd., D.R.No.0329759, dt.27.2.2023.
6) LIC policy No.662454139 stands in the name of Kolluru Yaswanth Naga Vinayak dt.29.11.2022.
7) LIC policy No.662454140 stands in the name of Kolluru Guna Naga Sai, dt.29.11.2022.
8) Death benefits of mother of the minors Kolluru Latha Devi is Rs. 10,00,000-00.
9)Bank locker D4 L.no 39 ky no.51.

'B' schedule:
Item-1: A tin sheet shed in D.No.4/931, Municipal ward No.4, an extent of 185.75 sq.yards = 155.287 sq.mtrs, situated in Rajupet, Machilipatnam within the limits of SRO, Machilipatnam, bounded by:
East :: municipal road.
South :: site of Javvaji Rambabu.
West :: site Matta Nagamani.
North:: house and site of Matta Nagamani.
Item-2: A tin sheet shed in D.No.3/48, Municipal ward No.3, an extent of 124 sq.yards = 110.22 sq.mtrs, situated in Inagudurupet, Machilipatnam within the limits of SRO, Machilipatnam, bounded by:
East :: house and site of Meera Jony and compound wall of this property.
South: municipal road.
West: municipal road.
North :: joint lane in between Meera Jony and this property.

C-schedule :
Death benefits of the deceased mother Of the minors is - Rs.5,00,000-00

D schedule :
Family pension of mother of minors.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది: 18-7-2025

మచిలీపట్నం
ది.08-7-2025

ఎస్.ఎస్.ఎస్.సాయిబాబు
పిటీషనర్ తరపు న్యాయవాది
మచిలీపట్నం.

ప్రకటన

నా క్లయింట్ ధర్మవరపు సూరిబాబు, తండ్రి : ఆంజనేయులు (లేటు) వారి సంజాయిషీ మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తికి సంబంధిత యాజమాన్య బదిలీలు ద.నెం.లు 11224/2023, 3259/2025, అన్ రిజిష్టర్డ్ విల్లు తేది : 28-7-2004 559/1984ల ద్వారా జరిగి నా క్లయింట్ పేరుపైన ఉన్నది.

షెడ్యూలు ఆస్తి వివరాలు : పూర్వపు తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుత కాకినాడ జిల్లా, సామర్లకోట ఎస్ఆర్ఓ ఇలాకా, పెద్దాపురం మండలం, జి.రాగంపేట గ్రామపంచాయతీ, జి.రాగంపేట గ్రామం ఆర్.యస్.నెం. 326, విస్తీర్ణం 196 చ॥గ॥, స.డోర్ నెం. 1-135 హద్దులు :
తూర్పు : పాలకుర్తి మంగాయమ్మ, పడమర : పాలకుర్తి మంగాయమ్మ ఉత్తరం : పాలకుర్తి మంగాయమ్మ, దక్షిణం : రోడ్డు

ఏ.యు. స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులో గృహరుణం పొందుచున్నారు. కావున సదరు ఆస్తిపై ఎవరికైననూ ఏ విధమైన అభ్యంతరాలు వున్న యెడల ఈ ప్రకటన ప్రచురించిన తేదీ మొదలు (7) ఏడు దినములలోగా ఈ దిగువ తెలిపిన మా అడ్రస్‌కి తగిన ఆధారాలతో లిఖిత పూర్వకంగా తెలియజేయ గలరు. లేనియెడల ఎవరికి ఏ విధమైన అభ్యంతరాలు లేవని భావించి లోను పొందుట జరుగును. గడువు తర్వాత వచ్చు ఏ విధమైన క్లయిమ్‌లు, అభ్యంతరాలు మా క్లయింట్ లేదా రుణదాతను గానీ ఏ విధమైన స్థిరపరచ జాలవని యావన్మందికి తెలియజేయు చున్నాను.

ఇట్లు
కె.సర్వేశ్వరరావు,
కె.అలేఖ్య,
న్యాయవాదులు,
డోర్‌నెం. 14-482, భగత్‌సింగ్ నగర్,
యన్‌టిఆర్ బస్టాప్ ప్రక్కన, యనమలకుదురు.
విజయవాడ. ఫోన్ : 95818 73334.

పేరు మార్పు

ఎన్టీఆర్ జిల్లా, నందిగామ మండలం, నందిగామ పాతహరిజనవాడ వాస్తవ్యులు ఆదూరి మదు కుమారుడు **ఆదూరి సంజీవ్** (పాత పేరు), **ఆదూరి సంజు** గా(కొత్త పేరు) మార్చుకోవడమైనది. జనన ధ్రువ పత్రము, పదవ తరగతి సర్టిఫికెట్‌నందు **ఆదూరి సంజు** (కొత్త పేరు)గా నమోదు చేయడం జరిగినది. కావున యావన్మంది ప్రజలు **"ఆదూరి సంజు"** గా గుర్తించి పిలవగలరని తెలియ జేయడమైనది.

ఆదూరి సంజు, నందిగామ.
సెల్ నెం. 93816 93760

మహారాజశ్రీ 3వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు, విజయవాడ
I.A. No. 30/2025 in O.S.No. 20/2025

Between:
పెండ్యాల శ్రీనివాసరావు ...పిటీషనర్ / వాది
మరియు
యార్లగడ్డ వెంకట బ్రహ్మేంద్ర వరప్రసాద్
...రెస్పాండెంట్ / ప్రతివాది

Respondent
యార్లగడ్డ వెంకట బ్రహ్మేంద్ర వరప్రసాద్
తండ్రి: గోపాల కృష్ణయ్య
ప్లాట్ నెం: 201, ట్రెండ్‌సెట్ హార్మోని
గాయత్రి నగర్, విజయవాడ.

పై దావాలో పిటీషనర్ రెస్పాండెంట్ యొక్క ఆస్తులకు జప్తు నిమిత్తం Attachment before Judgement పిటీషన్ దాఖలు చేసినారు. సదరు పిటీషన్‌లో నోటీసులు పలుమార్లు తీసుకోకపోవడం చేత పై నెంబరు పిటీషన్‌లో రెస్పాండెంట్ యొక్క హాజరు నిమిత్తము ది. 23-07-2025 తేదీన వాయిదా అయివున్నది. సదరు రెస్పాండెంట్‌కు సదరు పిటీషన్ పై ఆక్షేపణలు ఉన్నచో పై వాయిదా రోజున పై కోర్టులో ఉదయం గం. 10.30 లకు హాజరయ్యి తెలుపుకొనవలెను లేని యెడల పరోక్షంగా తీర్మానించబడును.

ఇట్లు
సుంకర నాగ శ్రీనివాసరావు, సుంకర శిరీష,
లింగాల శ్రీసాయి హర్షిత, తెల్లం దీప్తి
న్యాయవాదులు, పోరంకి, విజయవాడ.

మహారాజశ్రీ 3వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు, విజయవాడ
O.S.No. 20/2025

Between:
పెండ్యాల శ్రీనివాసరావు ... వాది
మరియు
యార్లగడ్డ వెంకట బ్రహ్మేంద్ర వరప్రసాద్
... ప్రతివాది

ప్రతివాది :
యార్లగడ్డ వెంకట బ్రహ్మేంద్ర వరప్రసాద్
తండ్రి: గోపాల కృష్ణయ్య
ప్లాట్ నెం: 201, ట్రెండ్‌సెట్ హార్మోని
గాయత్రి నగర్, విజయవాడ.

పై దావాలో వాది ప్రామిసరీ నోటు బాకీ వసూలు నిమిత్తం ప్రతివాదిపై దావా దాఖలు చేయటమైనది. సదరు దావాలో సమన్లను ప్రతివాది పలుమార్లు తీసుకోక పోవటం వలన పై నెంబరు దావాలో ప్రతివాది యొక్క హాజరు నిమిత్తం ది. 23-07-2025 తేదీన వాయిదా అయివున్నది. సదరు ప్రతివాది సదరు దావా పై ఆక్షేపణలు ఉన్నచో పై వాయిదా రోజున పై కోర్టులో ఉదయం గం. 10.30 లకు హాజరయ్యి తెలుపుకొనవలెను లేని యెడల పరోక్షంగా తీర్మానించబడును.

ఇట్లు
సుంకర నాగ శ్రీనివాసరావు, సుంకర శిరీష,
లింగాల శ్రీసాయి హర్షిత, తెల్లం దీప్తి
న్యాయవాదులు, పోరంకి, విజయవాడ.

In the Court of the III Addl. Dist. Judge, Kakinada
M.V.O.P. No. 33/2025

Between:
Amarthi Kanthamani & Others
Amarthi Kanthamani, W/o. late Venkateswara Rao, Hindu, Sarpavaram Village, Kakinada.
...Petitioners
AND
K.Krishna & Others
...Respondents

2. Janapala Suresh, C/o. J.Neelakantham, Hindu, aged 40 years, D.No. 69-3-1/1B, Nalluri Satyanarayana Nagar, Padamata, Vijayawada-10, Krishna Dist.,
...2nd Respondent

In the above matter the above 2nd Respondent is avaiding to take court summons intentionally. So you are here by attend befoer the Hon□ble Court **on 21-07-2025 at about 10.30 A.M.** either in person or by Advocate counsel. Otherwise in your absence, further proceedings follows.

S.NOOKA RAJU
Advocate for the Petitioner
Kakinada Ramaraopeta,
03-07-25 Kakinada, Cell:9848524409

ప్రకటన
మహారాజశ్రీ కాకినాడ 6వ అడిషనల్ జిల్లా జడ్జి వారి కోర్టులో
M.V.O.P.No.98/2023

వాసంశెట్టి సుజాత వగైరా **...పిటీషనర్లు**
మరియు
డి.చినబాబు వగైరా **...రెస్పాండెంట్లు**
2వ రెస్పాండెంటు
Thirumala Cabs rep by Propretor M.Sunil Kumar, D.No.54-6-42, 4th line, Phase 131, Autonagar, Vijayawada.

పై నెంబరు పిటీషనర్లు పై 2వ రెస్పాండెంటు తాలుకు బస్సు **AP16TA4271** యాక్సిడెంటు గురించి చేసిన పై నెంబరు పిటీషన్‌లో పై 2వ రెస్పాండెంటుకు నోటీసులు అమలు జరుగు నిమిత్తం వాయిదా **30-07-2025**కు కలదు. కావున పై కోర్టు వారి ఎదుట ఉదయం **గం.10.30ని॥లకు** హజరు అయ్యి అభ్యంతరములు తెలియపరచు కొనవలెను. లేని యెడల పై పిటిషను మీ పరోక్షమందు తీర్మానింపబడును.

సత్తి గంగాదేవి
పిటీషనర్ల న్యాయవాది
కాకినాడ కాకినాడ
8-7-2025 సెల్.9959244229

మహారాజశ్రీ కాకినాడ 1వ అదనపు జూనియర్ సివిలు జడ్జి వారి కోర్టులో
O.S. No. 244/2024

Between:
Dommeti Manga -వాది
మరియు
Chinthapalli China Babu, S/o. Nagaraju, Loco Pilot Shunter, Crew Base, ID: BZA 3987, Railway Quarters, Vijayawada.
-ప్రతివాది

సదరు పై నెంబరు గ్రంధమున మహారాజశ్రీ కోర్టు వారు మీకు ఎన్నిసార్లు సమన్లు జారీ చేయించినప్పటికిన్నీ ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున మీరు **ది. 21-7-2025 సం॥ తేదీన ఉదయం 10.30 ని॥లకు** మహారాజశ్రీ పై కోర్టు వారి ఎదుట హాజరు కావలయును. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

N.S.R.N.CHOWDARY
P.MANGADEVI
కాకినాడ Advocates, Kakinada
ది.23-6-2025 Cell: 9848222565

దావా సమన్లు
మహారాజశ్రీ గుంటూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఓ.యస్.నెం.36/2021

బిట్వీన్:
కొమ్మా సాంబ శివ రావు వగైరా ..... వాదులు
మరియు
కొమ్మా లింగా రావు వగైరాలు ... ప్రతివాదులు
టు,
D-2: గల్లా సాంబ్రాజ్యం,భర్త.మంగేశ్వర రావు, తండ్రి. లేటు కొమ్మా అప్పా రావు, నివాసం: చంద్రగూడెం, మైలవరం మండలం, కృష్ణా జిల్లా-521230

పై నెంబరు దావాలో 2వ ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:30-07-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:30-07-2025

వంకా వెంకటశివరామకృష్ణారెడ్డి,
వాదులు తరపు అడ్వకేట్, గుంటూరు.

IN THE COURT OF IV JUNIOR CVIL JUDGE (JUNIOR DIVISION): VIJAYAWADA
O.S No. 859 OF 2023

Between:
Canara Bank, (Erst-while Syndicate Bank), Vijayawada Main Branch, Vijayawada, Andhra Pradesh ....Plaintiff
AND
1.Sri Sai Balakrishna Decors Rep.by its Prop: Sri Sai Ram
2.Mohammad Akbar .... Defendants

To:
Defendant No.1
Sri Sai Bala Krishna Decors Rep .by its Prop: Sri Sai ram, S/o Venkata Subba Rao, aged about 42 years D.No.11-25-132, main road, Samaranam Chowk, Vijayawada, Andhra Pradesh-520001.

పై నెంబర్ దావాలో ఒకటో ప్రతివాది అయిన మీకు పై దావా నెంబర్. 859/2023 నోటీసులు పంపగా తీసుకొనక కాలయాపన చేయుచునందున. ఈ పేపర్ ప్రకటన ద్వారా పై దావా సంగతులు తెలియచేయవలసి నదిగా పై కోర్టు వారు ఆదేశించియున్నారు. కావున ది: 11/07/2025 ఉదయం గం. 10-30 ని. లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేదా మీ న్యాయవాది ద్వారా గాని హాజరై మీ యొక్క అభ్యతరములు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మాణించెదరని ఈ మూలంగా తెలియచేయడమైనది.

వాయిదా : 11/07/2025
(శ్రీకోర్ట వారి ఉత్తరువుల ప్రకారం)

BSNK Law Associates
B.SURYANARAYANA KUMAR, B.Com; BL;
B.SAI KRISHNA KARTHIK, MBA, LLB
D.No:32-15-104, Flat No: 01, Classic Towers, Ratnamamba Street, Moghalrajpuram, Vijayawada-10
Cell No.9848017859, 8185956019

కూచిపూడి నృత్య దుస్తులు, గజ్జెలకు మార్కెటింగ్‌పై దృష్టి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): కూచిపూడి గ్రామ మహిళలు తయారు చేసిన కూచిపూడి నృత్య దుస్తులు, గజ్జలకు విస్తృతంగా మార్కెటింగ్ సౌకర్యం కల్పించే దిశగా ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్లో నగరంలోని వారి చాంబర్లో సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్ఓ కె.చంద్రశేఖరరావుతో కలిసి కూచిపూడి గ్రామ అభివృద్ధిపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కూచిపూడి గ్రామంలోని 25 మంది స్వయం సహాయ సంఘాల మహిళలకు జీవనోపాధిలో భాగంగా కూచిపూడి నృత్య దుస్తులు, గజ్జలు తయారీపై శిక్షణ తీసుకొని ఆ సామాగ్రిని తయారు చేయడం జరిగిందన్నారు. కూచిపూడి గురువులకు తెలియజేసి కూచిపూడి గ్రామ మహిళలు తయారు చేసిన కూచిపూడి దుస్తులు, గజ్జలు కొనుగోలు చేసే విధంగా కృషి చేయాలన్నారు. జిల్లాలోని అన్ని విద్యాసంస్థలు కూచిపూడి గ్రామ మహిళలు తయారుచేసిన దుస్తులు, గజ్జలు కొనుగోలు చేసేందుకు



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అంతేకాకుండా అమెజాన్‌తో అనుసంధానమై కూడా ఆన్లైన్ ద్వారా అమ్మకాలు జరిపే విధంగా తగిన చొరవ చూపాలన్నారు. కూచిపూడి గ్రామాన్ని ఒక ఆధ్యాత్మిక, సాంస్కతిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన సమగ్ర కార్యాచరణ ప్రణాళికను వచ్చే సమావేశానికి సిద్ధం చేయాలన్నారు. కూచిపూడి గ్రామాన్ని ఆకర్షణీయమైన రంగులతో విగ్రహాలతో సుందరంగా తీర్చిదిద్దాలన్నారు రాష్ట్రీయ గ్రామీణ స్వచ్ఛ అభయాన్ కింద గ్రామంలో ఒక సాంస్కృతిక నడక నిర్వహించాలని, శ్రీ సిద్ధేంద్ర యోగి కళాక్షేత్రంలో ఒక అనుభవ పూర్వక కేంద్రాన్ని, మ్యూజియం, ప్రకృతి క్షేత్రాలను, కోనేరు, కనీస వసతులు అయిన మరుగుదొడ్లు తదితర ఏర్పాట్లు చేయాల్సి ఉందన్నారు. అంతేకాకుండా ఒక గురుకుల అకాడమీని, కూచిపూడి మహోత్సవాన్ని నిర్వహించడంతో పాటు స్థానికులను ఒప్పించి విడిది గహాలను కూడా ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం సుప్రసిద్ధ కూచిపూడి నాట్యాచార్యులు వెంపటి చినసత్యం అన్న కుమారుడు వెంపటి గోపాలకృష్ణ మాట్లాడుతూ కూచిపూడి గ్రామంలో డంపింగ్ యార్డ్, శ్మశాన వాటిక లేకపోవడంతో చాలా ఇబ్బందిగా ఉందని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని రాగా వెంటనే జిల్లా కలెక్టర్ స్పందిస్తూ అవసరమైన స్థలాన్ని కేటాయించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని మొవ్వ తహాసీల్దారుకు సూచించారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఎ పీడీ హరిహరనాథ్, ఉయ్యూరు ఆర్డిఓ బి.ఎస్ హేలా షారోన్, జిల్లా టూరిజం అధికారి రామ్ లక్ష్మణ్, మొవ్వ ఎంపీడీవో సుహాసిని, తహసీల్దారు మస్తాన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

మోడల్ జిల్లాగా తీర్చిదిద్దుతాం

ప్రజాశక్తి-అవనిగడ్డ: అభివృద్ధిలో కృష్ణాజిల్లాను మోడల్ జిల్లాగా తీర్చిదిద్దుతామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. పేదరిక నిర్మూలనతో పాటు అభివృద్ధిలో ఎపిని అగ్రగామిగా నిలపడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. సోమవారం రాత్రి అవనిగడ్డ టిడిపి కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం సంక్షేమ అభివృద్ధితో పాలన మొత్తాన్ని గాడిలో పెట్టామని ఆర్థిక విధ్వంసం నుండి ఇప్పుడిప్పుడే బయటపడుతున్నామన్నారు. కొడాలి నాని, వల్లభనేని వంశీ, పేర్ని నాని, జోగి రమేష్ లాంటి కొందరు కృష్ణాజిల్లా ప్రతిష్ట మసకబారేలా చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, అవనిగడ్డ నియోజకవర్గ పార్టీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు బొబ్బా గోవర్ధన్, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి కర్ర సుధాకర్, కోడూరు మండల అధ్యక్షులు బండే శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ హామీల అమలుకు పోరాటాలు

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

ప్రజాశక్తి-గన్నవరం: పేదల పక్షాన పోరాడేది ఎర్రజెండా మాత్రమే అని, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలయ్యే వరకు పోరాటాలు నిర్వహిస్తామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకష్ణ తెలిపారు. గన్నవరంలో రెండు రోజుల పాటు జరిగే సిపిఐ కృష్ణాజిల్లా మహాసభను పురస్కరించుకుని మంగళవారం గన్నవరం మూడు బొమ్మల సెంటర్లో సిపిఐ జిల్లా కార్యదర్శి నార్ల వెంకటేశ్వరరావు అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో ఏం చేశారో ప్రజలకు చెప్పాలన్నారు. అమరావతిలో రాజధాని నిర్మాణానికి, పింఛన్, తల్లికి వందనం ఇలా అన్ని ప్రభుత్వ పథకాలకు వందల కోట్లు అప్పులు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో దింపడానికి సిద్ధమయ్యారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిపక్షంలో స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించారని, ఇప్పటి మంత్రి నారా లోకేష్ అప్పట్లో స్మార్ట్ మీటర్లు బిగిస్తే



సభలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

పగలకొట్టాలని చెప్పారని అయితే అధికారంలోకి రాగానే స్మార్ట్ మీటర్లు పెడుతున్నారని చెప్పారు. విశాఖపట్నం ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ నిలుపుదల గురించి నోరు మెదపడం లేదన్నారు. తొలుత రాయ నగర్‌లోని కళ్యాణ మండపం నుంచి జాతీయ రహదారిపై ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు గడ్డం కోటేశ్వరరావు, కెవివి ప్రసాద్, ఎన్టీఆర్ జిల్లా నాయకులు దోనేపూడి శంకర్, దుర్గా భవాని, జిల్లా నాయకులు పెద్ది వాసుదేవరావు, కాట్రగడ్డ జోషి పాల్గొన్నారు.

వైఎస్సార్ జయంతి వేడుకలు



అవనిగడ్డలో...

ప్రజాశక్తి-గుడివాడ: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 76వ జయంతి వేడుకలను మంగళవారం పలుచోట్ల నిర్వహించారు. గుడివాడ రాజేంద్రనగర్‌లోని వైసిపి కార్యాలయంలో వైఎస్ జయంతి, రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కేక్‌ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో దుక్కిపాటి శశిభూషణ్, పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షులు మట్టా జాన్‌విక్టర్ తదితరులు పాల్గొన్నారు. మెరుగుమాల కాళీ ఆధ్వర్యంలో పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించి, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రక్తదానం చేశారు. **గుడ్లవల్లేరు:** మండల కేంద్రమైన గుడ్లవల్లేరు ఫ్లైఓవర్ పైన గల రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కోటప్రోలు నాగు, పెనుమాల రంగారావు, ఎల్ఐసి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు. వడ్లమన్నాడులోని వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి కేక్‌ని కట్ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కటికల జ్యోతిలత ప్రవీణ్, ఎంపీటీసీ సభ్యులు మండా దిలీప్ కుమార్, కొండలమ్మ గుడి మాజీ చైర్మన్ శేషంగోపి పాల్గొన్నారు. **నందివాడ:** నందివాడ బ్యాంక్ సెంటర్ నుంచి బైక్ ర్యాలీ నిర్వహించారు. వైఎస్ఆర్ విగ్రహానికి పార్టీ నేతలు, కార్యకర్తలు పూలమాలలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెయ్యల ఆదాం, వైసీపీ ఎంపీపీ పెయ్యల ఆదాం, కందుల నాగరాజు, దేశిరెడ్డి రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. **చల్లపల్లి:** స్థానిక దళితవాడ వద్ద రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు శీరం నాని, మోపిదేవి ద్వారకనాథ్, గొరిపర్తి సురేష్, వెనిగళ్ల రాజేష్, భాగ్యరావు తదితరులు పాల్గొన్నారు. **పామర్రు:** స్థానిక శివరాం కాంప్లెక్స్‌లో జరిగిన కార్యక్రమంలో పామర్రు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ముువ్వ మోహన్‌రావు, తాడిశెట్టి సాంబశివరావు, బిబి నాయక్, మత్తే కాసులు, చాగంటి అంజిరెడ్డి, పిట్టు శ్రీను, కాగిత సోమేశ్వరరావు, కాగిత శ్రీనివాస్ పాల్గొన్నారు. **మచిలీపట్నం అర్బన్:** మచిలీపట్నంలో జరిగిన జయంతి కార్యక్రమంలో రాష్ట్ర ముస్లిం సంక్షేమ సంఘ అధికార ప్రతినిధి సద్రుద్దీన్ ఖురేష్ మాట్లాడారు. **పమిడిముక్కల:** పమిడిముక్కలలో కేక్ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఏనుగ వెంకటరమణ కుమారి, వైసిపి మండల అధ్యక్షులు యలమంచిలి గణేష్, ఉపాధ్యక్షులు జంజాల సీతారామయ్య, కొలమంచిలి మహేష్ పాల్గొన్నారు. **ఘంటసాల:** కొడాలి, శ్రీకాకుళం సెంటర్లలోని వైయస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి వైసిపి జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తుమ్మల మురళీకృష్ణ, వేమూరి వెంకట్రావు, వేమూరి ప్రవీణ్, వైస్ ఎంపీపీ కుంపటి నాగేంద్రబాబు, చిట్టూర్పు సర్పంచ్ గూడపాటి వెంకటేశ్వరరావు, తెలుగురావుపాలెం సర్పంచ్ రాచూరి ప్రసాద్ బాబు, పాల్గొన్నారు. **అవనిగడ్డ:** అవనిగడ్డలోని వైసీపీ కార్యాలయం వద్ద రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదర్శ రైతులకు పట్టు వస్త్రాలు అందజేశారు. అనంతరం ర్యాలీగా వెళ్లి ఆర్టీసీ బస్టాండ్ సెంటర్లోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ప్రభుత్వ వైద్యశాలలోని రోగులకు రొట్టెలు, పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నియోజకవర్గ యువ నాయకులు సింహాద్రి వికాస్ బాబు, జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, ఎంపీపీ తుంగల సుమతీ దేవి, గ్రామ సర్పంచ్ గోరుముచ్చు ఉమా పాల్గొన్నారు. వైసీపీ యువ నాయకులు బడే గౌతం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆర్టీసీ బస్టాండ్ వద్ద రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. మాజీ దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కడవకొల్లు నరసింహారావు ఆధ్వర్యంలో అశ్వరావుపాలానికి చెందిన ఆదర్శ రైతు దాసినేని అర్జున్‌ను సత్కరించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి మండల అధ్యక్షులు నరహరిశెట్టి శ్రీమన్నారాయణ పూలదండలు వేసి నివాళులర్పించారు. **కంకిపాడు:** పెనమలూరు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త దేవభక్తుని చక్రవర్తి కంకిపాడులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

తప్పిపోయిన బాలుడు



ప్రజాశక్తి-గన్నవరం: బాలుడు లంకె అనిల్‌కుమార్ తప్పిపోయి గన్నవరం ఎయిర్పోర్ట్ నుండి పోలీస్‌స్టేషన్‌కు చేరాడు. ఎస్ఐ శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం. బాలుగు విజయవాడ అని చెబుతున్నాడని, తండ్రి లంకె శివ మెకానిక్‌గా పని చేస్తున్నాడని, తల్లి ప్రసన్న అని చెబుతున్నాడని తెలిపారు. బాబు వివరాలు ఎవరికైనా తెలిస్తే గన్నవరం పోలీస్‌స్టేషన్ 08676 252333కు సమాచారం అందించాలని కోరారు.

పి4 అమలుపై సమీక్ష

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: ప్రభుత్వం పేదరికం లేని సమాజమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన పి4 కార్యక్రమాన్ని అధికారులు సక్రమంగా నిర్వహించాలని ఇన్చార్జి ఎంపీడీవో ఎండి ఇమ్రాన్ అన్నారు. మండల పరిషత్ సమావేశపు మందిరంలో మంగళవారం పి4 మార్గదర్శరాలపై ఎండిఓ వివరించారు. పి4 నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ నరసింహులు సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 గోపాల్‌రావు, ఇంచార్జ్ ఈవోటిఆర్టి నరసింహారావు పాల్గొన్నారు.

సమ్మె జయప్రదం కోరుతూ ర్యాలీ

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: కార్మికుల శక్తి సామర్థ్యాలను నిర్వీర్యం చేసే పని గంటల పెంపును రద్దు చేసి ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని యూనియన్ బ్యాంకు ఉద్యోగుల సంఘం జోనల్ నాయుకులు జి.దుర్గారావు డిమాండ్ చేశారు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని అన్ని కార్మిక సంఘాలు, ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం మచిలీపట్నంలో కోనేరు సెంటర్ నుండి లక్ష్మీ టాకీస్ సెంటర్, జవ్వారుపేట, రాజుపేట సెంటర్ మీదుగా కోనేరు సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ, ఏఐటియుసి, బ్యాంక్ ఎంప్లాయిస్, అంగన్వాడి, ఆశ, కృష్ణా యూనివర్సిటీ, కాంట్రాక్ట్, బిల్డింగ్, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.



అడ్వాన్స్డ్ పోస్టల్ టెక్నాలజీ ప్రారంభం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: మచిలీపట్నం హెడ్ పోస్ట్ ఆఫీస్‌లో అడ్వాన్స్డ్ పోస్టల్ టెక్నాలజీ 2.0లో పైలెట్ ప్రాజెక్టుని ఇన్చార్జి పోస్టల్ సూపరింటెండెంట్ సురేష్ మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ మచిలీపట్నం ప్రధాన కార్యాలయంలో గతంలో హరిజంటల్ బేస్డ్ సాఫ్ట్వేర్‌తో కార్యకలాపాలు జరిగేవని మంగళవారం నుండి ఏపీటి 2.0 అడ్వాన్స్ టెక్నాలజీ సేవలు అందుబాటులోనికి తీసుకురావడం ద్వారా ప్రజలందరికి వేగవంతమైన, పారదర్శకమైన సేవలను అందించడానికి ఏర్పాటు చేయడం జరిగిందని పోస్టల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సూపరింటెండెంట్ నాగరాజు,పోస్టల్ ఇన్స్పెక్టర్ బెనర్జీ, పోస్ట్ మాస్టర్ శివప్రసాద్, ఇతర తపాలా సిబ్బంది పాల్గొన్నారు.



మురాల రాజేష్‌కు నివాళి

ప్రజాశక్తి-గుడివాడ: చిన్న వయసులోనే ప్రజా ఉద్యమాలలో పనిచేస్తూ అమరుడైన వ్యవసాయ కార్మిక సంఘ కృష్ణాజిల్లా మాజీ కార్యదర్శి మురాల రాజేష్ ధన్యజీవి అని సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు నివాళులర్పించారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆర్‌సిపి రెడ్డి అధ్యక్షతన జరిగిన రాజేష్ ద్వితీయ వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు. ఇలపర్రు, పామర్రులలోనే కాకుండా జిల్లాలో పలు ప్రాంతాల్లో జరిగిన భూపోరాటాలలో రాజేష్ పాత్ర మరువలేనిదన్నారు. సభలో యస్‌యఫ్ఐ జిల్లా కార్యదర్శి సమరం, ఐద్వా కార్యదర్శి పి.రజని, ప్రజా నాట్యమండలి గుడివాడ అధ్యక్షురాలు పి.వీరమ్మ, సాహితీ స్రవంతి అధ్యక్షులు లంకా సురేంద్ర, కౌలురైతు సంఘం మండల కార్యదర్శి ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ఇన్ఛార్జి రిజిస్ట్రార్‌గా శ్రీనివాస్ బాధ్యతలు



ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు ఇన్‌ఛార్జ్ సబ్ రిజిస్ట్రార్‌గా రగాని శ్రీనివాస్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న బానోతు జగన్‌ను విధి నిర్వహణలో అవకతవకలకు పాల్పడిన కారణంగా పక్కన పెట్టినట్లు సమాచారం. గతంలో మైలవరంలో పని చేస్తున్నప్పుడు జగన్ రాజధాని భూములకు అక్రమ రిజిస్ట్రేషన్ చేసినట్లు వచ్చిన ఫిర్యాదుపై విచారణ ఎదుర్కొంటున్నారు. పూర్తి స్థాయిలో విచారణ అనంతరం చర్యలు లేదా తిరిగి పోస్టింగ్ ఇస్తారా అనేది తెలియాల్సివుంది.



సొసైటీ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న బాధితులు

పాస్‌బుక్ ఇవ్వలేదని బాధితుల ఆందోళన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : మూలపాడు సొసైటీలోనూ మొత్తం రూ.75 వేలు తీసుకుని, బకాయిలు కట్టినా పాస్‌బుక్ ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని కాకి మార్తమ్మ కుటుంబ సభ్యులు మంగళవారం మూలపాడు సొసైటీ కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు. ప్రభుత్వ బ్యాంకులో రైతులకు అన్యాయం జరిగితే కనీసం స్పందించకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. పాస్ పుస్తకం ఇవ్వాలని తమ గోడును వెలిబుచ్చారు. జిల్లా కలెక్టర్ స్పందించాలని బాధితులు వేడుకుంటున్నారు. ఇప్పటికైనా స్పందించకపోతే మరణమే శరణ్యం అంటూ బాధితుల ఆందోళన చేపట్టారు. కోట్లు స్కాం చేసి దర్జాగా, రిటైర్ అయిన కార్యదర్శి మాధవరావుపై ఆరోపణలు వస్తున్నప్పటికీ చర్యలు తీసుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మాధవరావు కు కొందరి అధికారులు, స్థానిక నాయకులకు కొమ్ము కాస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు.



ఆర్‌టిసి డిపోలో ఆధునీకరణ పనుల పరిశీలన

ప్రజాశక్తి - తిరువూరు : ఏపీఎస్ ఆర్టీసీ జోన్ 2 విజయవాడ ఎగ్జిక్యూట్ డైరెక్టర్ జి.విజయరత్నం తిరువూరు డిపోలోని వివిధ విభాగాల్లో నిర్మించిన ఆధునీకరణ పనులను మంగళవారం ప్రారంభించారు. డిపో మేనేజర్ కార్యాలయం, విచారణ కేంద్రం, మహిళా కండక్టర్ల విశ్రాంతి గది, గారేజ్ సిబ్బందికి భోజనశాల, సెక్యూరిటీ రూమ్‌ను నిర్మించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్యారేజ్‌కు రానున్న మహిళా ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం దృష్టిలో పెట్టుకుని బస్సులను మంచి కండిషన్ పెట్టుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ఆయన విసన్నపేట బస్సు స్టేషన్ తనిఖీ చేసి టాయిలెట్స్ ఆధునీకరణ పనులను పరిశీలించారు.

పుస్తకాలు పంపిణీ



విజయవాడ : కానూరులోని వాసవి మహిళా మండలి చిల్డ్రన్స్ హోమ్‌లో 100 మంది చిల్డ్రన్స్‌కి నోట్ బుక్స్ అండ్ సానిటరీ పాడ్స్ అన్నే ట్రస్ట్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఇందులో అన్నే తార కృష్ణ, అన్నే మీరు కష్ణ, వేమూరి దీప్తి వర్ధని, అన్నే శ్రావణి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పొర్లుదండాలతో ఇంజినీరింగ్ కార్మికుల నిరసన

14వ రోజూ విజయవంతమైన సమ్మె

ప్రజాశక్తి - విజయవాడ : మునిసిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో విజయవాడ నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ కార్మికుల సమ్మె మంగళవారం నాటికి 14వ రోజుకు చేరింది. పెద్ద ఎత్తున కార్మికులు తరలి వచ్చి పొర్లుదండాలతో నిరసన వ్యక్తం చేశారు. జీఓ నెంబర్ 36 ప్రకారం వేతనాలు పెంచాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, యూనియన్ నేతలతో వెంటనే ప్రభుత్వం చర్చలు జరపాలని చేసిన నినాదాలు మారు మోగాయి. ఈ సందర్భంగా యూనియన్ గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ ఇంజినీరింగ్ కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని, లేనట్లయితే శానిటేషన్ కార్మికులను కలుపుకొని ఉద్యమాన్ని ఉధృతం చేసిన తరువాత జరగబోయే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తోందని హెచ్చరించారు. 14 రోజుల నుంచి ఎన్నో వ్యయప్రయాసాలకోర్చి కార్మికులు సమ్మె చేస్తున్నా, నగర వ్యాప్తంగా వివిధ రకాల సేవలు స్తంభించి ప్రజలు ఇబ్బందులు పడుతున్నా స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రభుత్వానికి చీమకుట్టినట్లుగా కూడా లేదని దుయ్యబట్టారు. ఇప్పటికైనా ప్రభుత్వం, మునిసిపల్‌శాఖ మంత్రి స్పందించి, ఇంజినీరింగ్ కార్మికులకు న్యాయబద్ధమైన వేతనాలు పెంచి, సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని కోరారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ సమ్మెకు సంపూర్ణ మద్దతునిచ్చి మాట్లాడుతూ ఇంజినీరింగ్ కార్మికుల హక్కుల పరిరక్షణకు, చట్టాల అమలుకు బుధవారం (9న) దేశ వ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో ఇంజినీరింగ్ కార్మికులు కూడా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి, ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమ్మె విరమించే విధంగా చొరవ చూపాలని డిమాండ్ చేశారు. బుధవారం జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మికవర్గం పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నగర అధ్యక్షులు ఎస్ జ్యోతిబాస్, కోశాధికారి స్టీఫెన్‌బాబు, నాయకులు నల్ల శ్రీను, శివ, నారాయణ, సైదులు, టి చిన్న, వెంకట్రావు, స్వరూ, దుర్గాప్రసాద్, కోటేశ్వరరావు, కిషోర్, టి.తిరుపతమ్మ, ఎం.బుజ్జమ్మ, విసాంబులు పాల్గొన్నారు.



పొర్లు దండాలతో నిరసన తెలుపుతున్న దృశ్యం

దుకాణాలు తనిఖీ, పొగాకు ఉత్పత్తులు స్వాధీనం

ఎన్‌టిఆర్ జిల్లాలో పోలీసు అధికారులు వారి సిబ్బందితో కలిసి వివిధ కళాశాలల పరిసర ప్రాంతాల్లో ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడలో డిసిపిలు కె.జి.వి.సరిత, కె.ఎం.మహేశ్వరరాజు పర్యవేక్షణలో ఎ.సి.పి. వారి వారి సబ్ డివిజన్ పరిధిలోని వివిధ కళాశాలలు, స్కూల్స్ ఉన్న పరిసర ప్రాంతాల్లో ఉన్న అన్నీ పాన్‌షాపులను, బడ్డీ కొట్లలో ఆకస్మిక తనిఖీ చేశారు. అక్రమంగా ఉన్న పొగాకు ఉత్పత్తులను స్వాధీనం చేసుకుని ఆయా యజమానులపై కేసులు నమోదు చేశారు. వివిధ కళాశాల్లో విద్యార్థులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి గంజాయి, పొగాకు ఉత్పత్తులు, గుట్కా, ఇతర మత్తు పదార్థాలను సేవించడం వల్ల కలిగే అనార్థాల గురించి ప్రత్యేక నిపుణులతో అవగాహన కలించారు. ఈ సోదాలు నిరంతరం కొనసాగుతాయని హెచ్చరించారు. **జగ్గయ్యపేట :** విజయవాడ సిటీ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ ఆదేశాల మేరకు జగ్గయ్యపేట సర్కిల్ పరిధిలో ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ కార్యక్రమంలో భాగంగా వివిధ దేవాలయాలు, విద్యాలయాలు, కోచింగ్ సెంటర్లు, హాస్టళ్ల పరిధిలోని వందకు పైగా బడ్డీకొట్లను, పాన్ షాపులను జగ్గయ్యపేట సిఐ పి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో 15 బృందాలు జగ్గయ్యపేట సర్కిల్ ఎస్ఐలు పర్యవేక్షణలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. దేవాలయాలు, ప్రార్థనాలయాలు విద్యాలయాలు, విద్యార్థుల సామూహికంగా ఉండే ప్రాంతాల్లో టొబాకో ఉత్పత్తులను విక్రయించకూడదని, నిషేధిత గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండే విద్యార్థులకు అవగాహన కల్పించారు. సిఐ వెంట జగ్గయ్యపేట ఎస్ఐ రాజు, ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్, చిల్లకల్లు ఎస్ఐ సాయి శ్రీనివాస్, వత్సవాయి ఎస్ఐ ఉమా మహేశ్వరరావు, పెనుగంచిప్రోలు ఎస్ఐ అర్జున్ పాల్గొన్నారు. **నందిగామ :** నందిగామ పట్టణంలో శ్రీవిద్య స్కూల్ వద్ద షాపులో విదేశీ సిగరెట్లు ఏసిపి తిలక్ గుర్తించారు. దాడులు నిర్వహించి వివిధ రకాల ఫ్లైవర్స్ బ్రాండ్స్ కలిగిన విదేశీ సిగరెట్లు సీజ్ చేశారు వీటి ఖరీదు లక్ష రూపాయల వరకు ఉంటుందని అంచనా, సేలం బ్రహ్మేశ్వరరావుపై కేసు నమోదు చేసినట్లుగా ఏసిపి వెల్లడించారు. ముఖ్యంగా యువత ఈ విదేశీ సిగరేట్లకు బానిసలై వారి జీవితాలను పాడు చేసుకుంటున్నారని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు బానిసవ్వొద్దని సత్ప్రవర్తనతో మంచి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయిలో ఉండాలని ఏసిపి తిలక్ సూచించారు. **వత్సవాయి :** మండల కేంద్రమైన వత్సవాయిలో హైస్కూల్ సరౌండింగ్ పరిధిలో, కాలేజీ సరౌండింగ్ పరిధిలో అనుమతి లేని సిగరెట్, గుట్కా అమ్మిన 9 మందిని పట్టుకొని – వారికి జరిమానా విధించినట్లు వత్సవాయి ఎస్ఐ పి.ఉమామహేశ్వరరావు తెలిపారు. అనుమతులు లేకుండా సిగరెట్లు గుట్కాలు అమ్మితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.



విజయవాడలోని ఓ దుకాణంలో అక్రమంగా నిల్వ ఉంచిన పొగాకు ఉత్పత్తులు స్వాధీనం చేసుకుంటున్న పోలీసులు

ప్రజా హోరై నినదిద్దాం...

సమాన పనికి సమాన వేతనం
కవాతు గీతమై
స్వర సాధన చేయాలి ఇప్పుడు
ఆశల కంచెలు కూలిన ప్రతి చోటా
కార్మికుల హక్కులు కాల రాస్తున్న
రాజ్యాలకు కళ్లెం వెయ్యాలిప్పుడు

గిట్టుబాటు ధర
గొంతుకులపై ప్రభుత్వం
ఇనుప పాదం మోపినప్పుడు
దున్నుతున్న నాగళ్ళు
నల్ల చట్టాల కాషాయానికి
కళ్లెం వెయ్యలేదా?

రండి.. రండీ.. లేచి రండి
సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి
పోరాడే సంఘాల రద్దుపై పిడికిలి ఎత్తుదాం
సమ్మె హక్కు చట్టబద్ధమేనని తేల్చి చెప్పుదాం

కరోనా కరువు కాలం నుండి
ఆగిపోయిన కరువు భత్యాలు సాధించుకుందాం
విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని చాటి
చెబుదాం
కనీస వేతనం,
8 గంటలు పని గంటలుగా పాటిద్దాం

ప్రభుత్వ శాఖలను ప్రైవేటైజేషన్ దిశగా
అడుగులు వేయిస్తున్న
ప్రభుత్వాలకు అడ్డుకట్ట వేస్తూ
పాత పెన్షన్ పునరుద్ధరించే దిశగా
సమస్యల పరిష్కారానికి సమ్మె చేద్దాం!
ఏకపక్షంగా ఏర్పాటు చేసిన
బిల్లు చట్టాలు ఇంకా కొనసాగవనీ తిప్పి కొడదాం

ఇకపై...
అక్రమ కేసులకు, బాష్పవాయువు దాడులకు,
బారికేడ్ల ముళ్లకంచెలకు బెదిరిపోమని
కార్యాలయాలు దాటి
నిర్భీతిగా శంఖారావం మోగించడానికి
కార్య క్షేత్రంలోకి దూకుదాం
ప్రజల ఆకాంక్షలు చట్టబద్ధం చేసే
రోజు ఒకటి రావాలి!
పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు
తప్ప
నినాదం మన అందరి దైనందిన
జీవన గీతం కావాలని..
కార్మికుల సంక్షేమం ప్రజా సంక్షేమం అయ్యే రోజు
ఒకటి రావాలని
నిరసన చాటుదాం
ప్రజా హోరై నినదిద్దాం!

- అనితా కృష్ణ గండమళ్ళ

దుర్గగుడికి కూరగాయలు వితరణ



ప్రజాశక్తి - వత్సవాయి : సేవాసమితి ఆధ్వర్యంలో విజయవాడ కనకదుర్గమ్మ గుడికి రెండున్నర క్వింటాలు కూరగాయలు అందజేశారు. పెనుగంచిప్రోలు గ్రామం నుండి తిరుపతమ్మ అమ్మవారి దీక్ష సేవా సమితి ఆధ్వర్యంలో దుర్గమ్మ అమ్మవారికి శాకాంబరి అలంకరణ ఉత్సవాలకు రెండున్నర టన్నులు కూరగాయలు పంపిణీ చేశారు.

విరాళం

ప్రజాశక్తి - వత్సవాయి : మండల కేంద్రమైన పెనుగంచిప్రోలు లో వేంచేసి ఉన్న శ్రీ తిరుపతమ్మ దేవస్థానం అమ్మవారికి విరాళంగా తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ నగరం కూకటపల్లి,బాలాజి నగర్ వాస్తవ్యులు శ్రీ ఆర్ కష్ణ,, కవిత దంపతులు శ్రీ తిరుపతమ్మ అమ్మవారికి సుమారు 403 గ్రాముల నాలుగు వెండి గిన్నెలు విరాళముగా ఆలయ అధికారులకు అందజేశారు.

ఇబ్రహీంపట్నం పిహెచ్‌సి సందర్శన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ అధికారి వైద్య ఆరోగ్య శాఖలో బదిలీపై వచ్చిన డాక్టర్ బాను నాయక్ (డి ఎల్ ఏ టి ఓ) సందర్శించారు. డాక్టర్ భాను రావడంతోనే టీబీ యూనిట్‌ను సందర్శించి టీబీ నిర్ధారణ పరీక్షలు నెలకు ఎన్ని జరుగుతున్నాయి, వాటిలో ఎన్ని టీబీ వ్యాధి నిర్ధారణ జరుగుతుందని, లెప్రసీ కేసులు గురించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి అయిన డాక్టర్ ఫారహీన్‌తో మాట్లాడారు. అనంతరం క్షేత్ర స్థాయి సిబ్బందికి టీబీ, లెప్రసీ కేసెస్ విషయంలో సూచనలు ఇవ్వడం, ఎఎన్ఎమ్, ఆశ వర్కర్లతో టీబీ స్క్రీనింగ్ గురించి లెప్రసీ వ్యాధి, ఇతర వాక్సినేషన్ గురించి సూచనలు చేశారు.



కొత్తపేట ప్రాథమిక పాఠశాల కనుమరుగు !



ప్రజాశక్తి-ఉంగుటూరు: ప్రభుత్వ విధానాలతో ప్రాథమిక పాఠశాలలు దీనావస్థలో ఉన్నాయి. కనుమరుగయ్యే పరిస్థితికి వచ్చాయి. మండలంలోని పొణుకుమాడు కొత్తపేట ఏరియాలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుడు ఇటీవల జరిగిన వేరే గ్రామానికి బదిలీపై వెళ్లారు. ఆయన స్థానాన్ని భర్తీ చేయకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ఆత్కూరు పాఠశాలకు చెందిన సబ్జెక్ట్ (తెలుగు పండిట్) ఉపాధ్యాయునితో పాఠశాల కొనసాగిస్తున్నారు. దీంతో ఆత్కూరులో సబ్జెక్ట్ టీచర్ కొరత ఏర్పడింది. కొత్తపేట పాఠశాలను రద్దు చేయాలనే ఉద్దేశంతోనే ఉపాధ్యాయలను కేటాయించలేదా అనేది అర్థం కాని ప్రశ్నగా ఉంది. గ్రామంలో అందరు పేద కుటుంబాలకు చెందిన కౌలు రైతులు, వ్యవసాయ కూలీలు మాత్రమే ఉన్నారు. ఈ గ్రామం నుండి పొణుకుమాడు స్కూల్‌కు వెళ్లాలి అంటే రెండు కిలోమీటర్లు, ఉంగుటూరు వెళ్లాలి అంటే నాలుగు కిలోమీటర్లు దూరం ఉంటుంది. ఇలాంటి గ్రామంలో ఉపాధ్యాయులను కేటాయించకుండానే బదిలీల ప్రక్రియ పూర్తి చేయడంతో విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ప్రస్తుతం కొనసాగుతున్న ఉపాధ్యాయుడిని డిప్లాయ్‌మెంట్ ద్వారా కేటాయించడంతో ఆ పాఠశాల రికార్డులు స్వాధీనం చేసుకునే హక్కు లేదు. అందుకే రికార్డు మొత్తం మండల విద్యా శాఖ కార్యాలయంలోనే కొనసాగాల్సి ఉంది. దీని వల్ల కొత్తపేట పాఠశాల ఉన్నట్లు గానీ, కొనసాగుతున్నట్లుగానీ ఏ విధమైన అధికారిక ఆధారాలు ఉండవు. మరలా తిరిగి పాఠశాల పునః ప్రారంభం చేయాలంటే కొత్త అనుమతులు అనివార్యం. ఉన్న పాఠశాల లనే మూసివేసే ఆలోచన ప్రభుత్వం చేస్తుంటే కొత్తగా అనుమతి ఎలా వస్తుంది అనేది గ్రామస్తుల ప్రశ్న. పాఠశాల మూతపడి పేద విద్యార్థులు విద్యకు దూరమవుతారని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.

పర్మినెంట్ ఉపాధ్యాయుడిని కేటాయించాలి

చింతాడ గోవర్థన్‌రావు

నాకు ఇద్దరు పిల్లలు. నేను ఈ పాఠశాలలోనే పిల్లల్ని చేర్చాను. నేను, నా భార్య ఇద్దరం కూలి పనులు చేసుకుంటూ కొద్దిగా కౌలు వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తాం. బయటకు పంపి పిల్లలను చదివించుకునే స్థోమత మాకు లేదు. అందుకే మా ఊరి పాఠశాలకు పర్మినెంట్ ఉపాధ్యాయుని కేటాయించి యధావిధిగా పాఠశాలను కొనసాగించాలి.

పిల్లలు చదువుకు దూరం

అల్లు పరమేశ్వరరావు

ఇక్కడ పాఠశాల లేకపోతే పిల్లలు చదువుకు దూరమవుతారు. మాకు లాగా కూలీలుగా మారతారు. ఉపాధ్యాయుడిని బదిలీ చేసి కొత్త ఉపాధ్యాయుడిని కేటాయించకపోవడం పట్ల కారణం ఏమిటో అధికారులు చెప్పాలి.

పిల్లలకు ఇబ్బంది లేకుండా చూస్తాం

ఉంగుటూరు ఎంఇఒ-2 జె.సాంబశివరావు

గతంలో పని చేసిన టీచర్‌కు ఒక సంవత్సరం కాలమే సర్వీస్ ఉండటంతో బదిలీల లిస్టులో చూపించలేదు. కానీ ఆయన బదిలీ కావాలి అని వేరే పాఠశాలకు వెళ్లారు. ప్రస్తుతం డిప్లాయ్‌మెంట్ ద్వారా కొత్తపేట పిల్లలకు విద్యను అందిస్తున్నాం. ఒక వేళ ఆమె వేరే వెళ్లాల్సి వస్తే సిఆర్‌పి ద్వారా కొనసాగిస్తాం. ఆగస్టులో ప్రభుత్వం డిఎస్సీ నిర్వహిస్తే దాని ద్వారా పర్మినెంట్ టీచర్‌ను కేటాయిస్తాం. అప్పటి వరకు ఆ పాఠశాలకు సంబంధించిన అన్ని రికార్డులు మండల కార్యాలయంలోనే ఉంటాయి. పిల్లలకు నష్టం జరగకుండా విద్యను అందిస్తాం.

పట్టిసీమ గోదావరి జలాలకు జలహారతి

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్ (గన్నవరం)

కృష్ణాడెల్టాలోని లక్షల ఎకరాలకు సకాలంలో సాగునీరు అందించేందుకు పట్టిసీమ ద్వారా కృష్ణా-గోదావరి నదులను అనుసంధానం చేసిన విజనరీ నాయకుడు సిఎం చంద్రబాబు నాయుడు అని సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ల వెంకట గోపాల కృష్ణారావు అన్నారు. బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామంలోని పోలవరం కుడి ప్రధాన కాలువ కి.మీ 130 దగ్గరకు వచ్చిన గోదావరి జలాలకు మంగళవారం పూలు, పసుపు, కుంకుమ చల్లి ఘనంగా జలహారతి సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నదుల అనుసంధానం చేసిన ఘనత చంద్రబాబుదేనని అన్నారు. పట్టిసీమ ద్వారా గన్నవరం మెట్ట ప్రాంతానికి నీరు అందించడానికి గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు రెండు కోట్ల సొంత నిధులతో మోటర్లు ఏర్పాటు చేశారని, ఆయకట్టు రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలవరం కుడి ప్రధాన కాలువ డిప్యూటీ



గోదావరి జలాలకు స్వాగతం పలుకుతున్న రైతులు

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆరెటి హనుమయమ్మ, మల్లవల్లి నీటి సంఘం అధ్యక్షులు తమ్మిశెట్టి రాంబాబు, రంగన్నగూడెం గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఎంపీటీసీ సభ్యులు పుసులూరు లక్ష్మీనారాయణ, ఉప సర్పంచ్ బెజవాడ వెంకట కృష్ణారావు, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు తుమ్మల దశరథ రామయ్య, ఎంపీసీఎస్ అధ్యక్షులు మొవ్వ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



కొండలమ్మను దర్శించుకున్న ట్రైనీ కలెక్టర్

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: వేమవరం గ్రామంలోని శ్రీ కొండలమ్మ అమ్మవారిని ట్రైనీ కలెక్టర్ ఫరీద్ బేగం మంగళవారం దర్శించుకున్నారు. ఆమెకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమెను సత్కరించి, అమ్మవారి చిత్రపటాన్ని, ప్రసాదాలను అందజేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడ్లవల్లేరు తాసిల్దార్ బి లోకరాజు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో వ్యక్తికి జైలు

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్ (గన్నవరం): బాపులపాడు మండలం వీరవల్లి పోలీసుస్టేషన్ పరిధిలోడ్రంక్ అండ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ఎనిమిది మందిని అరెస్టు చేయగా ఒక వ్యక్తికి నాలుగు రోజులు జైలు శిక్ష విధించినట్లు ఎస్ఐ శ్రీనివాసు తెలిపారు. ఈ నెలలో జరిపిన తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలను నడుపుతున్న ఎనిమిది మందిని కోర్టులో ప్రవేశపెట్టగా ఒకరికి జైలు శిక్ష, ఏడుగురికి ఒక్కొక్కరికి పది వేల రూపాయల చొప్పున జరిమానా విధించారు.

ఎటిఎస్ కేంద్రంలోనే ధ్రువపత్రాల జారీ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): రవాణా వాహనాలకు సామర్థ్యం ధ్రువపత్రాలను గూడూరు మండలం మల్లవోలు గ్రామంలో ఏర్పాటు చేసిన ఆటోమేటెడ్ టెస్టింగ్ మిషన్ (ఏటీఎస్) కేంద్రం ద్వారానే ఈ నెల 9 నుంచి జారీ చేస్తారని జిల్లా రవాణాధికారి పి.మురళీధర్ తెలిపారు. ఇకపై వాహన సామర్థ్యానికి సంబంధించిన స్లాట్లు ఏటీఎస్ కేంద్రంలో నమోదవుతాయని వెల్లడించారు. కృష్ణాజిల్లాలోని లారీ ఓనర్ల యూనియన్ సభ్యులు మరియు రవాణా వాహన యజమానులు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు.

రసాయన ఎరువులతో భూమికి చేటు

ప్రజాశక్తి-ఉంగుటూరు: అధికంగా రసాయన ఎరువుల వాడకం వల్ల భూమి తన సారాన్ని కోల్పోతుందని డిఆర్‌సి అండ్ డిడిఎ జ్యోతి రమణి అన్నారు. మండలంలోని మానికొండ గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అవసరానికి మించి ఎక్కువ మోతాదులో రసాయన ఎరువులు వాడటం వల్ల భూమి నిస్సారమవుతుందని, దీనికి ప్రతిగా పచ్చిరొట్ట, పశువుల పేడ లాంటివి వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖాధికారి జి.రమేష్, సిఆర్‌సి ఎఓ పద్మజ, ప్రకృతి వ్యవసాయ విభాగం ప్రతినిధి సీతారాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లికోడు డ్రెయిన్ పూడికతీత పనుల పరిశీలన

ప్రజాశక్తి-ఉంగుటూరు

పిల్లికోడు డ్రెయిన్ పూడికతీతతో మండలంలోని ఎలుకపాడు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని ఎలుకపాడు గ్రామం గుండా ప్రవహించే పిల్లికోడు డ్రెయిన్ పూడుకుపోయి సుదీర్ఘకాలంగా నీటి ప్రవాహం సరిగా జరగక పక్కనే ఉన్న నివాస ప్రాంతాలు ముంపు గురవుతున్న నేపథ్యంలో సిపిఎం ఆధ్వర్యంలో రెండేళ్లుగా పాలక ప్రజా ప్రతినిధులకు, అధికారులకు ఎన్నో వినతులు సమర్పించి సమస్యను వారి దృష్టికి తీసుకు వెళ్లగా స్పందించి మంగళవారం పూడికతీత పనులను చేపట్టారు. పూడికతీత పనులను సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టీవీ లక్ష్మణస్వామి, మండల కార్యదర్శి అజ్మీర వెంకటేశ్వరరావు, మండల కమిటీ సభ్యులు పి.శ్రీనివాసరావు, పి.మహేష్, గ్రామ కార్యదర్శి పి.దుర్గారావు (నాని), ఎన్.కపారావు, రంగారావు క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లికోడు మురుగు కాలవ ద్వారా వచ్చే మురుగు నీరు అంతా ఎలుకపాడు వద్ద బుడమేరులో కలుస్తుందన్నారు.ఎగువ గ్రామాల నుండి వచ్చే మురుగు నీరు అంతా ఈ పిల్లికోడు ద్వారానే బుడమేరు డ్రైవ్ లో కలవాల్సి ఉందని, పిల్లికోడు గుర్రపు డెక్క, ముళ్ళకంచెలు, నాచు దట్టంగా పట్టడంతో కాలువ మూసుకుపోయిందీ దీని వల్ల మురుగునీరు ప్రవాహం సరిగా జరగక కాలువ పక్కనే ఉన్న నివాస ప్రాంతాలు నిరంతరం కొద్దిపాటి వర్షానికి కూడా నీరు చేరి ముంపుకు గురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గత ఏడాది కురిసిన అధిక వర్షాలకు భారీగా వచ్చిన వరదతో ఈ గ్రామంలో ఇల్లు నీట మునిగి జనజీవన



స్తంభించిపోయింది, గ్రామస్తులంతా పది రోజులు పాటు పునరావాస కేంద్రంలో గడపాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ పరిస్థితిని గమనించి అధికారుల పై, ప్రజాప్రతినిధుల పై సిపిఎం ఒత్తిడి పెంచడంతో ఏళ్ల తరబడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యకు పరిష్కారం దొరికింది. పిల్లి కోడు డ్రైన్ మురుగు కాలువ పూడికతీత పనులను చేపట్టడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

సీతారత్నంకు ప్రముఖుల నివాళి

ప్రజాశక్తి-చల్లపల్లి: విశ్రాంత జిల్లా రవాణా అధికారి నాదెళ్ల శివరామకృష్ణ తల్లి సీతారత్నం పురిటిగడ్డలోని స్వగృహంలో సోమవారం రాత్రి కన్నుమూశారు. ఆమె స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణానికి ఉచితంగా 80 సెంట్లు స్థలాన్ని అందించి ఆదర్శంగా నిలిచారు.



సీతారత్నం భౌతికకాయాన్ని సిపిఎం మండల కార్యదర్శి యద్దనపూడి మధు, కమిటీ సభ్యులు కే బాబురావు, మేడేపల్లి వెంకటేశ్వరరావు సందర్శించి ఘనంగా నివాళు లర్పించారు. పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ విజయరావు, ఎంపీటీసీ సభ్యులు జంపాన అంకమ్మ, ఉపాధ్యాయులు దేవరపల్లి సురేష్‌బాబు, ప్రముఖులు వెంకట నరసయ్య, దేవభక్తుని గోపాలకృష్ణ, పరుచూరి సురేష్, నాదెల పిచ్చయ్య, వడ్లమూడి గోపీచంద్, తగిరిశ సాంబశివరావు తదితరులు నివాళులర్పించారు.

మొక్కల పెంపకం ప్రతిఒక్కరి బాధ్యత

ప్రజాశక్తి-ఉంగుటూరు: మొక్కలు పెంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మండల పరిషత్ అధ్యక్షురాలు వడ్లమూడి సరోజినీ అన్నారు. స్టేట్ లెవెల్ హార్టికల్చర్ ప్లాంటేషన్ ప్రోగ్రాంలో భాగంగా తేలప్రోలు, ఇందుపల్లి, కొయ్యగూరపాడు, వేంపాడు తదితర గ్రామాల్లో 200 కొబ్బరి మొక్కలు, 100 నిమ్మ మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా సరోజిని మాట్లాడుతూ ప్రపంచం కాలుష్యమయంగా మారుతుందని, దానిని నిలువరించే దానికి మొక్కలు నాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కొలుసు రవీంద్ర, మాజీ అధ్యక్షులు ఆరుమళ్ల వెంకటకృష్ణారెడ్డి, ఇఒపిఆర్డి దిలీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఆహారం పంపిణీ

ప్రజాశక్తి-పామర్రు: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాడిశెట్టి నాగేశ్వరరావు (పాము) 15వ వర్థంతి మంగళవారం పామర్రులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎదలకు ఆహార ప్యాకెట్లు పంచి పెట్టారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తాడిశెట్టి సాంబశివరావు మాట్లాడుతూ పేద ప్రజలకు నాగేశ్వరరావు అందించిన సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో కంకిపాడు వైస్ ఎంపీపీ ధూళిపూడి కృష్ణకిషోర్, పాము యూత్ ఆర్గనైజర్ తాడిశెట్టి బాల వెంకట పూర్ణేష్, అల్లాడ రాజేష్, చక్రీక వల్లి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: ఉమ్మడి కృష్ణాజిల్లా విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్పీ మహేష్ ఆదేశాల మేరకు ఎన్ఫోర్స్మెంట్ అధికారులు మంగళవారం మచిలీపట్నం చింతకుంటపాలెం లక్ష్మీ వెంకటేశ్వర ట్రేడర్స్ రైస్ మిల్లుపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అధికారులు అక్రమంగా నిల్వ ఉంచిన 300 బస్తాలు పిడిఎస్ బియ్యం పట్టుకున్నారు. మిల్లు యజమానిపై 6ఎ కేసు నమోదు చేశారు. మిల్లు నిర్వాహకుడుపై గతంలో పలు 6ఎ కేసులు ఉన్నట్లు అధికారులు తెలిపారు.

యుజి ఆనర్స్ కోర్సుకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: 2025-26 విద్యా సంవత్సరం నుండి యూజి (నాలుగు సంవత్సరాల ఆనర్స్ డిగ్రీ) కోర్సులు ప్రారంభించేందుకు అనుబంధిత కళాశాలల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కృష్ణా యూనివర్సిటీ అడ్మిషన్ల డైరెక్టరేట్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సులను ప్రారంభించాలనుకునే కళాశాలలు యూనివర్సిటీ నిర్ణయించిన నమూనాలో గవర్నింగ్ బాడీ/మెనేజిమెంట్ ఆమోదంతో కూడిన ప్రతిపాదనను, ఆనర్స్ కోర్సుల జాబితా, మౌలిక సదుపాయాలు, అర్హత గల అధ్యాపకుల వివరాలతో కలిపి సమర్పించాలన్నారు. కళాశాలలు యూజీసీ నిబంధనల ప్రకారం తగిన మౌలిక వసతులు, అధ్యాపకులు కలిగి ఉండాలని, దరఖాస్తులు ఈ నెల 14లోగా కృష్ణా యూనివర్సిటీ అడ్మిషన్ల డైరెక్టరేట్‌కు మచిలీపట్నంలో సంప్రదించాలని కోరారు.

వీరబాబుకు సత్కారం

ప్రజాశక్తి-అవనిగడ్డ: దివి మార్కెట్ యార్డ్ కమిటీ వైస్ చైర్మన్‌గా నియమితులైన జనసేన పట్టణ పార్టీ అధ్యక్షులు రాజనాల వీరబాబును ఆ పార్టీ నాయకులు సత్కరించారు. మంగళవారం అవనిగడ్డలో వీరబాబును కలసి నాగాయలంక మండల జనసేన పార్టీ సీనియర్ నాయకులు బండిరెడ్డి హరి, భోగాధి కరుణాకర్, లంకేశ్వరరావు తదితరులు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువా కప్పి సత్కరించారు.

రైతు ఉపాధి భవిష్యత్తుకు భరోసా

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా రైతుల పొలాల్లో పండ్లతోటల పెంపక కార్యక్రమానికి రెడ్డిగూడెం మండలం శ్రీరాంపురంలో ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో సర్పంచ్ శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'ఉపాధి హామీ చట్టాన్ని నిజమైన అభివృద్ధి పథంగా మార్చేందుకు ఇది ఒక అద్భుతమైన ముందడుగు' అని పేర్కొన్నారు. రైతులకు ప్రత్యక్ష లాభాన్ని చేకూర్చే ఈ కార్యక్రమంలో భాగంగా, మామిడి, జామ, నేరేడు, సీతాఫల, ఆవకాడో లాంటి పండ్ల చెట్లను రైతుల పొలాల్లో నాటనున్నారు. ఇవి తక్కువ నీటితో పెరిగి, 2, 3 ఏళ్లలో ఆదాయాన్ని అందించే శాశ్వత ఆస్తులుగా మారుతాయని సర్పంచ్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు మారయ్య, గ్రామ టిడిపి అధ్యక్షులు డేవిడ్, ఉప సర్పంచ్ ఇందిర ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ రాధాకృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

వేదాద్రి పోచంపల్లిల్లో పొలం పిలుస్తోంది

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని వేదాద్రి, పోచంపల్లి గ్రామాలలో పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట ఎడిఎ భవాని మాట్లాడుతూ రైతులు ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన పంటల బీమా కోసం ప్రీమియం కట్టుకోవాలని తెలిపారు. ప్రత్తి పంటకు ఎకరానికి రూ.1900లు జులై 15 లోపు కట్టుకోవాలని, వరి పంటకు ఎకరానికి రూ.850లు ఆగష్టు 15 లోపు కట్టుకోవాలని తెలిపారు. సొంత భూమి కలిగిన, సిసిఆర్‌సి కార్డు పొందిన రైతులు తమ పొలం పాస్ బుక్, ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్ జీరాక్స్ తీసుకొని సమీప మీ సేవ (సిఎస్‌సి) సెంటర్‌లో కాని, సచివాలయంలో కాని, రైతులు సొంతగా ఎన్‌సిఐపి పోర్టల్‌లో కానీ నమోదు చేసుకోవచ్చని తెలిపారు. పంట రుణాలు తీసుకున్న రైతులకు నేరుగా బ్యాంకు నుండి ఇన్సూరెన్సు ప్రీమియం జమవుతుందని తెలిపారు. అన్నదాత సుఖీభవకు చెందిన 10వ తారీకు వరకు అర్జీలు తీసుకుంటారన్నారు. కావున అర్హత కలిగిన రైతులు తమ గ్రామంలోని రైతు సేవ కేంద్రంలో నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రస్తుత పంటల్లో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వరలక్ష్మి, ఆర్ఎస్‌కె సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మద్దుల పర్వలో...

రెడ్డిగూడెం : మండలంలోని ముచ్చినపల్లి మద్దులపర్వ గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విస్సన్నపేట వ్యవసాయ సహాయ సంచాలకులు కె.శశికళ మాట్లాడుతూ పొడిదుక్కులో నేరుగా వరి విత్తనం జల్లుకునే పద్ధతిలో రైతులు ఎదుర్కొనే ప్రధాన సమస్య కలుపు అన్నారు. వరి విత్తనం 15 రోజులకు ఒకసారి, 30 రోజులకు ఒకసారి కలుపు తీయాలన్నారు. పంట కాలంలో మొదటి 30 నుండి 40 రోజులు కలుపు లేకుండా రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వరి విత్తన 48 గంటల లోపు పెండి మిథాలిన్ 30శాతం ఈసీ మందును ఒక లీటరు ఒక ఎకరానికి చొప్పున, విత్తిన 20 నుండి 25 రోజులకు బిస్పైరీ బ్యాక్ 10శాతంపైరజో సల్ఫరాన్ 10శాతం మందును ఎకరాకు 120 గ్రాములు చొప్పున విత్తినం 40 రోజులకు మెట్ సెఫ్యూరాన్ మీథైల్ మందును 80 గ్రాములు ఒక ఎకరానికి చొప్పున పిచికారి చేసుకోవాలని రైతులకు తెలిపారు. అనంతరం వరి పంట పొలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.శ్రీనివాసరావు, సర్పంచ్ అట్లూరి శ్రీనివాసరావు వ్యవసాయ విస్తరణ అధికారి ఎ.పవన్ కుమార్, విఎఎ శ్రీను ఝాన్సీ రైతులు పాల్గొన్నారు.

చింతలపాడు ఎరుకోపాడు గ్రామాల్లో...

తిరువూరు : తిరువూరు మండలంలోని చింతలపాడు, ఎరుకోపాడు గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి పి.పద్మ పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. నాట్లువేసే ముందు కొనలు తుంచి నాటడం వల్ల కాండం తొలిచే పురుగు గుడ్ల సముదాయాలను నశింపచేయ వచ్చని ఆమె రైతులకు వివరించారు. డెమో ద్వారా రైతులకు చూపించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చాట్ల దానయ్య, వ్యవసాయ విస్తరణ అధికారి జి.అరుణ్ కుమార్, రైతులు పాల్గొన్నారు. అనంతరం ఎరుకోపాడులో పత్తి పొలాలు పరిశీలించారు.

సార్వత్రిక సమ్మెపై ప్రచారం

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : లేబర్ కోడ్లు రద్దు కోరుతూ బుధవారం తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను కార్మికులందరూ జయప్రదం చేయాలని సర్కిల్ వన్ యూనియన్ గౌరవ అధ్యక్షులు కార్పొరేటర్ బి.సత్యబాబు పిలుపు నిచ్చారు. 53వ డివిజన్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం కార్మికుల గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్కిల్ వన్ యూనియన్ గౌరవ అధ్యక్షులు, కార్పొరేటర్ సత్యబాబు మాట్లాడారు. రథం సెంటర్ నుండి బుధవారం ఉదయం జరిగే కార్మిక మహా ప్రదర్శనలు మున్సిపల్ కార్మికులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమం లోయూనియన్ నాయకులు ఆదిలక్ష్మి, నాగలక్ష్మి పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం :** దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె, ర్యాలీ కార్మిక ప్రదర్శనలో అధిక సంఖ్యలో పాల్గొనాలని సిఐటియు మండల కార్యదర్శి యం మహేష్ పిలుపునిచ్చారు. కొండపల్లి పారిశ్రామిక వాడలో కార్మికులను ఉద్దేశించి మంగళవారం ఆయన మాట్లాడారు. కొండపల్లి హెచ్‌పిసిఎల్ ఆయిల్ సెక్టార్ డ్రైవర్స్ యూనియన్ సిఐటియు ప్రెసిడెంట్ ఎస్.సుందరరావు, కార్యదర్శి పి.శేషగిరి ఉపాధ్యక్షులు సుబ్బారావు పాల్గొన్నారు. **విజయవాడ సిటీ :** కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ పశ్చిమ



నందిగామంలో కరపత్రాలు పంచుతున్న నాయకులు

నియోజకవర్గ 50వ డివిజన్ టైలర్ పేట జోడు బొమ్మలు సెంటర్ నుండి ప్రచార కార్యక్రమం సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించారు. సిఐటియు నగర ఉపాధ్యక్షులు, కార్పొరేటర్ సత్యబాబు, కార్మిక సంక్షేమ సంఘం నాయకులు ఎన్ గురప్ప, మున్సిపల్ వర్కర్ సీనియర్ పశ్చిమ నగర అధ్యక్షులు వై.ఏడుకొండలు, శివ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు రాజు. స్వీపర్ సీనియర్ నాయకులు వై రమణ. అరుణ. రమాదేవి. శ్రీను తదితరులు పాల్గొన్నారు. **వత్సవాయి :** సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి బి.రాము పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు ఈ సమ్మె



50వ డివిజన్‌లో సమ్మె జయప్రదం కోరుతూ ర్యాలీ చేస్తున్న సత్యబాబు, స్థానికులు, నాయకులు

నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్మికులకు గంటలు పెంపుదలకు నిరసనగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. **నందిగామ :** బిల్డింగ్ కార్మికులు నందిగామ గాంధీ సెంటర్ లో కరపత్రాలను నాయకులు విడుదల చేశారు. సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె. గోపాల్, బిల్డింగ్ వర్కర్ యూనియన్ నాయకులు అధ్యక్షులు షేక్ పితాన్ పాల్గొన్నారు. నందిగామలో మున్సిపల్ పారిశుధ్య, ఇంజనీరింగ్ కార్మికులు మంగళవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి దసవరపు సైదా, అధ్యక్షులు సలికేటి నరేష్, ఇంజనీరింగ్ నాయకులు పాల్గొన్నారు. సమ్మెకు మద్దతుగా నందిగామ కె.వి.ఆర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ నాయకులు విద్యార్థులు మంగళవారం కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు గోపి నాయక్, ఎస్ఎఫ్ఐ జిల్లా సభ్యులు షేక్ కాజు, కెవిఆర్ కాలేజీ కమిటీ సభ్యులు నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

పేట ఎంఎల్ఎ శ్రీరాం తాతయ్య పర్యటన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : సుపరిపాలనలో తొలిఅడుగు డోర్ టు డోర్ టిడిపి కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణంలో 18వ వార్డు మార్కండేయ బజారులో ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పర్యటించి ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను వివరించి వారి సమస్యలడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రంగాపురం రాఘవేంద్ర, నూకల కుమార్ రాజా, మేక వెంకటేశ్వర్లు, మైనేని రాధాకష్ణ, సంగెపు బుజ్జిబాబు, కన్నెబోయిన రామలక్ష్మి, ఇర్రి నరసింహారావు, గొట్టే నాగరాజు, పేరం సైదేశ్వర రావు, షేక్ ఖాసిం, బొల్లేపల్లి భోజరాజు, తూములూరి అశోక్ తదితరులు పాల్గొన్నారు. **మైలవరం :** అర్హులందరికీ సంక్షేమ పథకాలు, అందించటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ అన్నారు. సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి కార్యక్రమంలో భాగంగా 5వ రోజు మంగళవారం మైలవరంలోని 101,103 బూత్‌లలో గడపగడపకు తిరుగుతూ ఏడాది పాలనలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన, చేయబోయే సంక్షేమ పథకాలు అభివృద్ధితో పాటు నియోజకవర్గ అభివృద్ధికి స్థానిక శాసనసభ్యులు చేస్తున్న కృషిని వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. **వత్సవాయి :** టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, టిడిపి రాజకీయ కార్యదర్శి టిడి జనార్ధన్ లింగాలలో ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిశారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో ఇంటింటికి కాలినడకన వెళ్తూ గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముందుగా మండలంలో ఉన్న డ్వాక్రా గ్రూప్‌ల బుక్ కీపర్లు తమ సమస్యలను పరిష్కరించవలసిందిగా టిడి జనార్ధన్ ఒక వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టిడి జనార్ధన్ తల్లికి వందనం పథకంపై లబ్ధిదారుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు. **నందిగామ :** పట్టణ పరిధిలోని స్థానిక పదో వార్డులో కూటమి నేతలతో పర్యటించిన నందిగామ మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణ కుమారి పర్యటించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు ఏచూరి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి కాసర్ల లక్ష్మీనారాయణ, కత్తురోజు శ్రీనివాస చారి, బూత్ కన్వీనర్ రాటకొండ రమణ, సాంబశివరావు స్థానికులు పాల్గొన్నారు.

జెండా కర్రను తొలగించిన గుర్తు తెలియని వ్యక్తులు

ప్రజాశక్తి - మైలవరం : మైలవరంలోని మూడు విగ్రహాల వద్ద ఉన్న వైసిపి దిమ్మె వద్ద ఉన్న మూడు రంగుల ఐరన్ జెండా కర్రను గుర్తు తెలియని వ్యక్తులు పీకి డ్రైనేజీలో పడవేశారు. వైసిపి నాయకులు జెండా కర్రను తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని, మైలవరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఇది పిరికి పంద చర్య అని అన్నారు.



మొక్క నాటుతున్న ఎంఎల్ఎ శ్రీరాం తాతయ్య

పలుచోట్ల వైఎస్ఆర్ జయంతి

విజయవాడ : కానూరు ఓల్డేజ్ హోమ్‌లో అన్నే చిట్టి బాబు ఆధ్వర్యాన అన్నదానం చేశారు. ఈ కార్యక్రమానికి అన్నే శ్రవణ్ కుమార్, పిడికిటి రామ కోటేశ్వరరావు, కాకాని సుబ్బారాజు, వేమూరి బాలకృష్ణ, గురజారవి తదితరులు పాల్గొన్నారు. **విజయవాడ సిటీ :** మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసిన రాజశేఖర్ రెడ్డి ప్రతిమకు పార్టీ శ్రేణులతో కలసి ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పేదలకు పండుళ్లు, కేక్ లు,అన్నవితరణ, పంపిణి చేశారు. **విజయవాడ రూరల్ :** విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామంలో వైఎస్ఆర్ 76వ జయంతి వైసిపి నున్న గ్రామ పార్టీ ఆధ్వర్యంలో జరిగింది. వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రైతు దినోత్సవం సందర్భంగా రైతులు భీమవరపు సుబ్బారెడ్డి, భూముల శివారెడ్డి, పెయ్యల రాజాకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కన్వీనర్ పోలారెడ్డి చంద్రారెడ్డి, యార్యారెడ్డి నాగిరెడ్డి, రైతులు పాల్గొన్నారు. **కంచికచర్ల :** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు వైసిపి ఆధ్వర్యంలో మంగళవారం కంచికచర్ల మండలంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక నెహ్రూ సెంటర్‌లో పట్టణ వైసిపి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి నందిగామ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావు పూల మాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. **జగ్గయ్యపేట :** పట్టణంలోని విలియంపేట, బలుసుపాడు రోడ్డు కన్యాకుమారి సెంటర్, క్రిస్టియన్ పేట, కోదాడ రోడ్డు యాక్సిస్ ఎటియం, ఆర్టీసీ బస్టాండ్‌లో వైఎస్ఆర్ జయంతి నిర్వహించారు. కేక్ కట్ చేసి పూలతో నివాళులర్పించారు. అనంతరం విజయవాడ రోడ్డు బైపాస్ రోడ్డులో ఉన్న వైయస్సార్ కాంస్య విగ్రహం, ధనంబోర్డు, తొర్రగుటపాలెం, డాంగేనగర్‌లో పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ విగహాలకి నాయకులు పూలమాలలువేసి, కేక్ కట్ చేసి ఘనంగా నివాళు లర్పించారు. **తిరువూరు :** పట్టణంలో, గ్రామాల్లో రాజశేరరెడ్డి విగ్రహాలకు, చిత్ర పటాలకు పూల మాలేసి నివాళ్ళు అర్పించారు. మల్లెల గ్రామంలో కేక్ కట్ స్వీట్లు పంపిణీ చేశారు. **ఇబ్రహీంపట్నం :** కొండపల్లి కాంగ్రెస్స్ కార్యాలయంలో కాంగ్రెస్స్ జిల్లా కమిటీ అధ్యక్షులు బొర్రా కిరణ్, స్థానిక నాయకులు వైఎస్ఆర్ చిత్రపటానికి నివాళు లర్పించారు. **వీరులపాడు :** జుజ్జూరు గ్రామంలో నందిగామ మాజీ శాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్‌రావు పాల్గొన్నారు. **వత్సవాయి :** జిల్లా వైసిపి కార్యదర్శి చేని రాంబాబు, బీసీ సెల్ కార్యదర్శి బాత్తు.రామారావు .గ్రామ్ పార్టీ అధ్యక్షుడు గుడిమెట్ల శంకర్ తదితరుల ఆధ్వర్యంలో వైఎస్ఆర్ జయంతి నిర్వహించారు.

పండ్ల తోటల్లో మొక్కలు నాటే కార్యక్రమం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని ధర్మవరప్పాడు తండా గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజి ఎన్ఆర్ఇజిఎస్)లో భాగంగా జిల్లా నీటి యాజమాన్య సంస్థ విజయవాడ వారి ఆధ్వర్యంలో పండ్ల తోటల మొక్కలు నాటే ప్రత్యేక కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో పండ్ల తోటల ప్రాజెక్టులు కీలకపాత్ర పోషిస్తున్నాయన్నారు. రైతులకు దీర్ఘకాలిక స్థిరమైన ఆదాయం లభించడానికి, పర్యావరణ పరిరక్షణకు ఈ తోటలు దోహదం చేస్తున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశానిర్దేశంలో వ్యవసాయానికి కొత్త ఊపును తీసుకువచ్చేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, రైతులు పెద్ద సంఖ్యలో హాజరై మొక్కలు నాటే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

దొంగతనాలు, చైన్ స్నాచింగ్‌పై పటిష్ట నిఘా : ఎస్‌పి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ముందస్తు సమాచార వ్యవస్థను బలోపేతం చేసుకొని, రాత్రిపూట జరిగే దొంగతనాలు, చైన్ స్నాచింగ్ వంటి నేరాలు జరగకుండా పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు సూచించారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ సిసిఎస్ పోలీసులతో సమీక్ష సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన టెక్నాలజీని ఉపయోగిస్తూ నేరాల నియంత్రణకు, కృషి చేయాలన్నారు. నేరస్తులు చేసే నేరాలకనుగుణంగా దర్యాప్తు విధానం కూడా మార్చి నేరాలను పూర్తి కట్టడి చేయడంలో కృషి చేయాలన్నారు. ఎవరైనా మీ పోలీస్ స్టేషన్ పరిధిలో విహారయాత్రలకు, బంధువుల ఇళ్లకు వెళ్ళవలసి వస్తే ముందస్తు సమాచారం పోలీసు వారికి తెలియజేస్తే గస్తీ ఏర్పాటు చేస్తామని, ఇంటికి రక్షణ కల్పిస్తామని అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జైలు నుండి రిలీజ్ అయిన పాత నేరస్తులపై నిఘా పెట్టి, వారు కొత్తగా ఏ నేరంలో కూడా పాల్గొనకుండా కాకుండా వారి పై గట్టి నిఘా ఏర్పాటు చేయాలన్నారు. నేరస్తులను గుర్తించడంలో నేరాలు అదుపు చేయడంలో సీసీ కెమెరాల పాత్ర



ప్రధానమైందన్నారు. నేరం జరిగేందుకు అవకాశం ఉన్న ప్రతి ప్రదేశంలో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే సీసీ కెమెరాలు పని తీరును ఎప్పటికప్పుడు పరిశీలించుకుంటూ వాడుకలో లేని వాటిని పునరుద్ధరించాలని ఆదేశించారు.అపార్ట్మెంట్లు, వ్యాపార వాణిజ్య సముదాయాలు, జన సందోహం ఉన్న రద్దీ ప్రదేశాల యందు సీసీ కెమెరాలు అమర్చుకునేలాగా యజమానులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించి నిఘాను మరింత కట్టుదిట్టం చేయాలన్నారు.అలగే జిల్లాలో గంజాయి అయినవాళ్లు కనబడకుండా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి కట్టడికి కృషి చేయాలన్నారు. గంజాయి విక్రేతలు ఎవరైతే ఉన్నారో వారి కదలికలను అనునిత్యం గమనిస్తూ, వారి ఆటలు కట్టడి చేసి గంజాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.గంజాయి వినియోగించకుండా చూడటం, గంజాయి సేవించడం వలన కలిగే అనర్ధాలు, ఎదురయ్యే దుష్పరిణామాలు గూర్చి ప్రతి విద్యాలయాల వద్ద అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అలాగే స్పెషల్ పార్టీ సిబ్బంది విధులపై దిశా నిర్దేశం చేశారు.స్పెషల్ పార్టీ సిబ్బంది తమ యొక్క విధుల పట్ల నిబద్ధత కలిగి సమయపాలన మరియు సమయస్ఫూర్తి కలిగి ఉండాలని ఏ సమయం అయినా ఎలాంటి పరిస్థితులలోనైనా విధుల పట్ల నిబద్ధత కలిగి ఉండాలని తెలిపారు. విధులు నిర్వర్తించే సమయంలో ప్రజలతో మర్యాదపూర్వకంగా, సహనంతో వ్యవహరించాలని స్పష్టమైన సూచనలు చేశారు.అలాగే బందోబస్తు నిర్వహించే సమయంలో అనుమానాస్పద వ్యక్తులు తారసపడితే ఎప్పటికప్పుడు పైఅధికారులకు ఆ సమాచారాన్ని తెలియజేస్తూ ముందస్తు చర్యలు తీసుకోవడంలో కీలక పాత్ర పోషించాలన్నారు. వృత్తిపరమైన, వ్యక్తిగతమైన క్రమశిక్షణ పాటిస్తూ పోలీస్ శాఖ ప్రతిష్ట పెంచే విధంగా విధులు నిర్వర్తించాలని సూచించారు.

నిషేధిత భూములపై అభ్యంతరాలు తెలపాలి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

మచిలీపట్నం టౌన్ భాస్కరపురం పరిధిలోని ఆర్ఎస్ నెంబర్ 26, 27, 168, 169, 140లో గల భూమి బ్రహ్మపురం వీధి పరిధిలోని ఆర్ఎస్ నెంబర్ 391, 192, 393, 396, 379-1లో గల భూమి పై, మచిలీపట్నం టౌన్ మాచవరం వీధి పరిధిలోని ఆర్ఎస్ నెంబర్. 282-2లో గల భూమిని గతంలో ఆన్ పేమెంట్ ఆఫ్ మార్కెట్ వాల్యూ కింద ప్రభుత్వ ఉద్యోగులకు అసైన్ చేసి ఉన్నారని మచిలీపట్నం నార్త్ తహసిల్దార్ నాగభూషణం తెలిపారు. ప్రస్తుతం ఈ భూములు నిషేధిత భూముల కింద నమోదు కాబడి ఉన్నాయన్నారు. కొంత మంది భాస్కరపురం, బ్రహ్మపురం, మాచవరంకు చెందిన వారు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి వీలుపడటలేదని, ఈ భూములను సెక్షన్ 22ఎ నుండి తొలగించమని పలుమార్లు కోరారని తెలిపారు. ఈ భూములను 22ఎ నుండి తొలగించడానికి ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే పది రోజుల్లోపు మచిలీపట్నం నార్త్ తహసిల్దార్‌కు రాత పూర్వకముగా తెలియజేయాలని కోరారు.

గంజాయి విక్రయిస్తున్న ఆరుగురు అరెస్టు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు గంజాయి విక్రయిస్తున్న వారిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరచగా వారికి రిమాండ్ విధించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుడ్లవల్లేరు గ్రామానికి చెందిన యువకులు గంజాయి కి బానిస అయ్యి వారి జల్సా ఖర్చులకు గంజాయిని పోరుగు రాష్ట్రానికి చెందిన వారితో పరిచయాలు పెంచుకొని వారి వద్ద గంజాయిని తక్కువ ధరకు తీసుకువచ్చి గుడ్లవల్లేరు లోని చుట్టుపక్కల యువకులకు అలవాటు చేసి వారి జీవితాలను పాడు చేస్తున్న సమాచారంతో గుడ్లవల్లేరు ఎస్ఐ ఎన్ వివి సత్యనారాయణ టెక్నికల్ ఎవిడెన్స్ ని వాడుకుంటూ వారిపై నీఘ పెంచి ఖచ్చితమైన సమాచారంతో జూన్ 28న రెవిన్యూ సిబ్బంది సహకారంతో వారిపై దాడి చేసి గుడ్లవల్లేరు గ్రామానికి చెందిన ఆరుగురు బంకూరి కొండలరావు, మెరుగు జాన్



బాబు మత్తే ప్రకాష్, బొడ్డు సురేంద్ర,బడుగు భవాని శంకర్, కోటే భార్గవ్ యువకులను అరెస్టు చేసి కోర్టు ముందు ప్రవేశపెట్టగా 15 రోజులు రిమాండ్ విదించి నెల్లూరు జైలుకు తరలించారు.

ఇగ్నైట్ సెల్‌ను ప్రారంభించిన జెసి

ప్రజాశక్తి-విజయవాడ: మంగళవారం కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో



స్వర్ణాంధ్ర ఏ 2047 దార్శనిక ప్రణాళికలో భాగంగా ఏర్పాటుచేసిన ఇగ్నైట్ సెల్‌ను జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ ప్రారంభించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను అధికారులు వివరించారు. ప్రీ స్కూల్, బాల అలెర్ట్, బాల సంజీవిని కిట్, గ్రోత్ మానిటరింగ్, గుడ్లు పాలు, టీహెచ్ఆర్, పోషణ వాటిక తదితర కార్యక్రమాల గురించి వివరించారు. అదేవిధంగా వన్ స్టాప్ సెంటర్, దత్తత, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సీడీపీవోలు భానుమతి, జ్యోత్స్న, డీసీపీవో ఎం. రాజేశ్వరరావు, దుర్గా భవాని, జాన్సన్, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే కూటమి ధ్యేయం

ప్రజాశక్తి-గుడివాడ : కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే కాక పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. మంగళవారం పట్టణంలోని 22, 32 వార్డుల్లో సుపరిపాలనకు తొలి అడుగు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గోకవరపు సునీల్, టిడిపి పట్టణ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, ఎన్‌టిఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు పాల్గొన్నారు. **పమిడిముక్కల:** కూటమి ప్రభుత్వం పేదలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని పామర్ ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా అన్నాడు ఆగినపర్రు, మామిడిపల్లి గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఆయన పర్యటించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు రాజులపాటి శ్రీనివాసరావు, జక్కా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. **గన్నవరం:** గత ప్రభుత్వ నిర్వాకం వల్ల అధ్వానంగా మారిన రహదారుల అభివృద్ధికి తమ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రూ.866 కోట్లు ఖర్చు చేసినట్లు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గన్నవరం మండలం గోపవరపు గూడెం, కట్టుబడిపాలెం, ముదిరాజుపాలెం గ్రామాల్లో మంగళవారం సాయంత్రం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ఏడాది కాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ రూపొందించిన కరపత్రాన్ని, గన్నవరం నియోజకవర్గంలో తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన తరువాత ఈ ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ రూపొందించిన కరపత్రాన్ని ప్రజలకు పంపిణీ చేశారు. సంక్షేమ పథకాల అమలు తీరును లబ్ధిదారులు అడిగి తెలుసుకున్నారు. స్థానికుల సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి రూ.20.76 కోట్లు వెచ్చించినట్లు చెప్పారు. ఎన్నికల్లో



పమిడిముక్కలలో...

ఇచ్చిన హామీల అమలులో భాగంగా తల్లికి వందనం పథకం ద్వారా ఇప్పటికే తల్లులు ఖాతాలో నిధులు జమ అయినట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు గూడపాటి తులసి మోహన్, టిడిపి నాయకులు చిరుమామిళ్ల సూర్యం, గ్రామ ప్రెసిడెంట్ పల్లగాని రాంబాబు, మాజీ సర్పంచ్ వెంకట రత్నం, వేమూరి రవి, నల్లూరి కోటయ్య, భానుమూరి భాను ప్రకాష్, మేడేపల్లి రమ తదితరులు పాల్గొన్నారు. **కంకిపాడు:** కంకిపాడులో మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి సుపరిపాలన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికీ తిరుగుతూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తుమ్మలపల్లి హరికృష్ణ, క్లస్టర్ ఇన్చార్జులు దేవినేని రాజా, పులి శ్రీనివాసరావు, అన్నే రామారావు పాల్గొన్నారు.

పారిశుధ్యం మెరుగుదలకు కృషి చేయాలి

ప్రజాశక్తి-విజయవాడ: వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని శానిటేషన్ మెరుగుదలకు ప్రజారోగ్య విభాగంలోని అధికారులు, ఉద్యోగులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజారోగ్య విభాగం (సిఎంఒహెచ్) ముఖ్యఅధికారి డాక్టర్ కె అర్జున్‌రావు పేర్కొన్నారు. శానిటరీ ఇనిస్పెక్టర్లు, శానిటరీ సెక్రటరీల విస్తృత స్థాయి సమావేశం విఎంసి నూతన బిల్డింగ్‌లో మంగళవారం విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిఎంఒహెచ్ డాక్టర్ అర్జున్‌రావు మాట్లాడుతూ...ఈ సమావేశంలో



డోర్ టు డోర్ కలెక్షన్, సెగ్రిగేషన్, ప్రజారోగ్య శాఖ కార్మికులు ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం దీనిలో శానిటరీ సెక్రటరీలు సానిటరీ ఇన్స్పెక్టర్లు, శానిటరీ సూపర్వైజర్లు వారి పర్య వేక్షణలో అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. లోడర్ పాయింట్లు పరిశుభ్రంగా ఉంచడం, వెక్టార్ కంట్రోల్ పైన అవగాహన కల్పించడం మరియు నిర్మూలించడం, ఐడెంటిఫై చేసిన గార్బేజి వనరబుల్ పాయింట్స్ను ప్రతిరోజు శుభ్రపరచడం జరుగుతుందన్నారు. ట్రేడ్ లైసెన్సులు పాతవి కట్టించడం కొత్తవి చట్ట ప్రకారం లైసెన్సులు మంజూరు చేయడం జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో మూడు సర్కిళ్లలో పనిచేయుచున్న అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ గారు, డాక్టర్ బాబు శ్రీనివాస్ గారు, డాక్టర్ గోపాల్ నాయక్ గారు, సానిటరీ సూపర్వైజర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్లు, శానీటరీ సెక్రటరీలు పాల్గొనినారు.

డాగ్ కెనాల్స్ నిర్మాణానికి భూమి పూజ

ప్రజాశక్తి-విజయవాడ: ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనరేట్ పరిధిలో ప్రముఖులు, వివిఐపిలు, ముఖ్య వ్యక్తులు విచ్చేసే సమయంలో వారి భద్రత విషయంలో, వివిధ బందోబస్తులలో, నార్కోటిక్స్, నేర పరిశోధనలలో , ప్రముఖుల పర్యటనలలో ఎటువంటి సంఘటనలు జరుగకుండా ప్రశాంతంగా



జరిగేందుకు ముందస్తు చర్యలలో బాగంగా ఎక్సప్లోజివ్స్ లను గుర్తించేందుకు, తనిఖీలను నిర్వహించేందుకు శిక్షణ ఇచ్చిన డాగ్‌లను ఉపయోగించడం జరుగుతుందని నగర పోలీసు కమిషనర్‌ఎస్‌వి రాజశేఖర్‌బాబు అన్నారు. సిటీ ఆర్మడ్ రిజర్వ్ గ్రౌండ్ సమీపంలోని డాగ్స్ కెనాల్ వద్ద ఆగస్టు నెలలో శిక్షణ పూర్తి చేసుకుని వస్తున్న రెండు డాగ్ ల కోసం అధనంగా మరో రెండు డాగ్ కెనాల్స్‌లను నిర్మించడానికి మంగళవారం నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు చేతుల మీదుగా భూమి పూజ నిర్వహించారు.

రోడ్లపై నీరు నిలబడకుండా చూడాలి

ప్రజాశక్తి-విజయవాడ: చిన్నపాటి వర్షానికే ప్రధాన రహదారులపై కూడా నీరు నిలబడి ఉంటుందని, నగర వ్యాప్తంగా రహదారులపై నీరు నిలబడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నగర కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. నైజాం గేట్, సీఎస్ఐ చర్చ్, వించిపేట, పంజా సెంటర్, గొల్లపాలెం గట్టు తదితర



ప్రాంతాలను నగర కమిషనర్ మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... వర్షాకాలం దశ్య చిన్నపాటి వర్షానికే రోడ్ల పైన నీటి నిల్వలు ఉంటే వాటికి వెంటనే తగిన చర్యలు తీసుకొని రోడ్డుపైన నీటి నిల్వలు ఉండకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నైజాం గేట్ మేజర్ ఔటఫాల్ డ్రైన్ వద్ద జరుగుతున్న డిసిల్టింగ్ పనులను పరిశీలించి పూర్తి స్థాయిలో పనులను పూర్తి చేయాలని కోరారు. వర్షాకాలం దశ్య నగరం మొత్తం డిసిల్టింగ్ పనులు శరవేగంగా జరగాలని అన్నారు. సైడ్ కాలవల్లో ఎటువంటి వ్యర్థాలు లేకుండా చూసుకోవాలని కోరారు. వర్షపు నీటి ప్రవాహంలో ఎటువంటి అంతరాయం లేకుండా చూసుకోవాలని, అధికారులను ఆదేశించారు. అనంతరం వించిపేట, కొండ ప్రాంతాలన్ని పర్యటించి అక్కడ నివసిస్తున్న ప్రజలతో మాట్లాడి వారికి త్రాగునీటి సరఫరా ఎలా వస్తుంది, పారిశుధ్య నిర్వహణ ప్రతిరోజు జరుగుతుదా వంటి విషయాలపై ఆరా తీశారు. పంజా సెంటర్ వద్ద గల తప్తి కాంటీన్ ను పరిశీలించారు. ఈ పర్యటనలో చీఫ్ మెడికల్ హెల్త్‌ఆఫీసర్ డాక్టర్ అర్జున్‌రావు, ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటనారాయణ, డిప్యూటీ సిటీ ప్లానర్ చంద్రబోస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె శ్రీనివాస్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ పాల్గొన్నారు.



రాష్ట్ర బేస్‌బాల్ పోటీలకు చిలుకూరి వారి గూడెం విద్యార్థులు

ప్రజాశక్తి - మైలవరం : మండలంలోని ఎస్‌ఎఎస్‌ఆర్ జడ్పీహెచ్‌ఎస్ స్కూల్ చిలుకూరు వారి గూడెం విద్యార్థులు రాష్ట్రస్థాయిలో జరిగేబేస్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కుసుమ కుమారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి కృష్ణాజిల్లా బేస్‌బాల్ పోటీలు ఈ నెల 6న నాగాయలంకలో జరిగాయని ఈ పోటీల్లో తమ పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. ఈ నెల 12న అనంతపురంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. ఎం వెంకట శ్రావణి, ఎస్.థామ్సన్, వినయ్ కుమార్, భవ్య, కార్తీక్, వీరికి శిక్షణ ఇచ్చిన ప్రత్తిపాటి శ్రీనివాసరావు, పల్లపు శ్రీనివాసరావులను ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

బిఎల్‌ఒలకు శిక్షణ

ప్రజాశక్తి - విజయవాడ : ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా నూతన ఓటర్ల జాబితా తయారీలో బూత్ లెవెల్ అధికారుల పాత్ర కీలకమైనదిగా భావించి ఎలక్షన్ కమిషన్ వారి ఆదేశాల ప్రకారం బూత్ లెవెల్ అధికారులకు ట్రైనింగ్ నిర్వహించాలని ఆదేశించారు. సదరు ఆదేశాల ప్రకారం 80- విజయవాడ సెంట్రల్ అసెంబ్లీ నియోజక వర్గ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, కమిషనర్ వారి సూచనల మేరకు అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, చీఫ్ సిటీ ప్లానర్ మంగళవారం మునిసిపల్ కమిషనర్ కార్యాలయం, విజయవాడలో గల న్యూ మీటింగ్ హాల్లో కొనసాగిన శిక్షణ కార్యక్రమంలో అయన మాట్లాడుతూ నియోజక వర్గంలో 267 మంది బూత్ లెవెల్ అధికారులకు ఫారం-6, 6,7,8 ఓటర్ల జాబితా తయారీ, మార్పులు, చేర్పులు, మరణించినవారు, వలస వెళ్లిన వారి ఓటర్లను పరిశీలించి తుది సమాచారం ఎలా అందించాలో తెలిపారు. మరణించిన, శాశ్వతంగా చిరునామా మారిన ఓటర్లు, ఓటర్ల వివరాలను తప్పకుండా సేకరించాలని ఆదేశించారు. ఓటర్ల జాబితా నవీకరించే సమయంలో వాస్తవిక సమాచారం సేకరించాలని, ఎంక్వయిరీకి వేళ్ళు సమయంలో ప్రజలతో మర్యాదపూర్వకముగా ప్రవర్తించాలని శిక్షణ కార్యక్రమంలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్.సురేష్ కుమార్, స్పెషల్ డిప్యూటీ తహశీల్దార్ పాల్గొన్నారు.

అధిక మైలేజీతో మహీంద్ర ఫ్యూరియో 8

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మహీంద్రా అధునాతన ప్లాంటులో తయారైన ఫ్యూరియో 8 వాహనం, ఎల్సీవీ సెగ్మెంట్లో వివిధ అవసరాలకు అనుగుణంగా, ప్రధానంగా 4 టైర్ కార్గో, 6 టైర్ కార్గో అనే రెండు వేరియంట్లలో లభిస్తుంది. అని మహీంద్ర ఎగ్జిక్యూటివ్ బోర్డు సభ్యుడు వినోద్ సహాయ తెలిపారు . నగరంలోని మహీంద్ర షోరూం నందు ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు.అత్యధిక లాభదాయకంగా ఉండేలా రూపొందించిన ఫ్యూరియో 8 అనేది తన విభాగంలోని మిగతా వాహనాలతో పోలిస్తే అత్యుత్తమ మైలేజీ,అందిస్తుందని అన్నారు .అత్యధిక పేలోడ్ సామర్థ్యాలు, సౌకర్యం, సదుపాయం, భద్రతకు పెద్ద పీట వేస్తూ అధునాతనమైన క్యాబిన్ తదితర ఫీచర్లతో లభిస్తుంది అన్నారు. ఈ విభాగంలో అసామాన్యమైన ప్రయోజనాలను, అత్యధిక లాభాలను అందించే విధంగా ఫ్యూరియో 8 రూపొందించబడింది అని తెలిపారు. అందుకే 'ట్రక్ బద్లో, తక్దీర్ బద్లేగీ' (ట్రక్కును మార్చండి, భవిష్యత్తు మారుతుంది) అనే నినాదం దీనికి చక్కగా సరిపోతుందని తెలిపారు. 'అత్యధిక మైలేజీని పొందండి లేదా ట్రక్కును వాపసు చేయండి' అనే హామీతో ఆవిష్కరించిన కొత్త మహీంద్రా ఫ్యూరియో 8 శ్రేణి ఎల్సీవీ ట్రక్కుల శ్రేణి, అత్యధిక నిర్వహణ

ధర్నాతో దిగొచ్చిన హైవే అధికారులు

ఎన్‌హెచ్ 65పై ప్రమాదాలు నివారించాలని సిపిఎం ఆందోళన

ప్రజాశక్తి - విజయవాడ : సిపిఎం ఆందోళనతో నేషనల్ హై-వే అధికారులు కదిలారు. రాణిగారితోట నేతాజి బ్రిడ్జీ సెంటర్, కృష్ణలంక పరిధిలో రెండు సబ్-వేల నిర్మాణాలు చేపట్టి కృష్ణలంక ఎన్‌హెచ్ 65 పై ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని కోరుతూ సిపిఎం పెద్ద ఎత్తున మంగళవారం ధర్నా నిర్వహించింది. సిపిఎం నిర్వహించిన ధర్నా అనంతరం జాతీయ రహదారుల శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ (పి.డి) విద్యాసాగర్ ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, తూర్పు సిటీ కమిటీ కార్యదర్శి పి.కృష్ణ, ఇతర నేతలను రప్పించి చర్చించారు. స్థానిక ప్రజలు, సిపిఎం నేతల ప్రధాన డిమాండ్లను హై-వే అధికారులు అడిగి తెలుసుకున్నారు. తరచూ ప్రమాదాల నివారణకు నేతాజి బ్రిడ్జీ సెంటర్‌లో అండర్‌పాస్ వేయాలని హై-వే అధారిటీ ఆలోచనగా ఉందని ఈ సందర్భంగా పి.డి విద్యాసాగర్ వ్యక్తం చేయగా, దానిపై సిపిఎం నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రమాదాల నివారణకు రహదారిపై కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. దీనిపై పి.డి సమాధానమిస్తూ... రాణిగారితోట ఏరియాలోని నేతాజి బ్రిడ్జి సెంటర్‌లో సిపిఎం నేతలు సూచించిన విధంగానే సబ్-వే నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. వారం రోజుల్లో కన్సెల్టెన్సీవారితో ప్రత్యేక సమావేశం నిర్వహించి, డిపిఆర్‌ను తయారు చేసి సబ్‌వే నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు.


ధర్నా చేస్తున్న నాయకులు స్థానికులు


అధికారులకు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

సిపిఎం ధర్నా

కృష్ణలంకలోని పలు డివిజన్ల ప్రజలు, ఆపార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి రాణిగారితోటలోని నేషనల్ హై-వేస్ అధారిటీ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యాలయం గేటు వద్ద సిపిఎం ధర్నా నిర్వహించారు. హే-వేపై ప్రమాదాలను నివారించాలని, సబ్‌వేల నిర్మాణాలు చేపట్టాలని, ప్రజా ప్రతినిధులు, అధికారుల వైఖరి నశించాలని కోరుతూ చేసిన నినాదాలు హోరెత్తాయి. ధర్నా అనంతరం జాతీయ రహదారుల శాఖ రీజనల్ ఆఫీసర్ (ఆర్.ఒ) ఆర్‌కె సింగ్‌కు డిమాండ్స్‌తో కూడిన వినతిపత్రాన్ని నేతలు అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాద్ మాట్లాడుతూ...ప్రమాదాలకు నియంగా మారి, ప్రాణాలు గాలిలో కలిసిపోతున్న జనావాసాల మధ్యలో గుండా పోతున్న కృష్ణలంక 65 జాతీయ రహదారిని స్టేట్‌హై-వేగా మార్పు చేయించి, రెండు వేర్వేరు ప్రాంతాల్లో సబ్‌వేల నిర్మాణాలతో పాటు స్పీడ్ బ్రేకర్లు, బ్లింకర్స్, పోలీస్ పికెట్ తదితర ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని, లేనట్లయితే స్థానిక ప్రజలను కలుపుకొని రాజకీయాలకతీతంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకోకపోతే కష్ణలంక ప్రాంత ప్రజలు హైవే దిగ్బందిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శివర్గ సభ్యులు బి.చిన్నారావు, టి.చంద్రశేఖర్, కె.రమణ, నగర నాయకులు ఎన్.నాగేశ్వరరావు, డి.వరప్రసాద్, వి.గురుమూర్తి పాల్గొన్నారు.

నగరంలో కన్నప్ప విజయోత్సవ యాత్ర

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : నగరంలో సీనియర్ హీరో, నిర్మాత మంచు మోహన్‌బాబు సందడి చేశారు. కన్నప్ప చిత్రం విజయోత్సవ యాత్రలో భాగంగా బెంజ్ సర్కిల్లోని క్యాపిటల్ సినిమాస్‌లో ప్రముఖ గజల్ శ్రీనివాస్ నేతృత్వంలో నాగ సాధువులు, మాతాజీలతో కలిసి మోహన్ బాబు కన్నప్ప చిత్రాన్ని వీక్షించారు. తొలుత నాగ సాధువులు వివిధ పీటాల మఠాధిపతులు, మాతాజీలను ఆయన ఘనంగా సత్కరించారు. అనంతరం



మోహన్‌బాబు మాట్లాడుతూ కన్నప్ప చిత్రాన్ని ఇంతటి ఘనవిజయం చేసినందుకు ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపేందుకు విజయవాడ నగరానికి వచ్చినట్లు తెలిపారు. కాళహస్తిలోని భక్త కన్నప్ప జీవిత చరిత్రను ఆధారంగా కొన్ని మార్పులతో ఈ చిత్రాన్ని నిర్మించినట్లు తెలిపారు. తెలుగు ప్రజలందరూ తప్పక కన్నప్ప చిత్రాన్ని వీక్షించాలని ఆయన కోరారు. కన్నప్ప పాత్రలో మంచు విష్ణు జీవించాడని, ఆయన నటన సినిమాకు హైలెట్‌గా నిలిచిందని, ఈ చిత్రంలో హీరో ప్రభాస్, బాలీవుడ్ హీరో అక్షయ్ కుమార్, మలయాళ హీరో మోహన్‌లాల్, హీరోయిన్ కాజల్, నటుడు శరత్ కుమార్ నటించడం తమకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. అనంతరం గజల్ శ్రీనివాస్ మాట్లాడుతూ హిందూ మతం ప్రచారంలో భాగంగా విశ్వహిందూ పరిషత్ నాగ సాధువులు పలు ఆశ్రమాలకు చెందిన మాతాజీలతో కలిసి కన్నప్ప చిత్రాన్ని వీక్షించడం సంతోషంగా ఉందని తెలిపారు. విలేకరుల సమావేశంలో నటుడు శివ బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ ఎమల్షన్ గృహశోభ ప్రత్యేక కలర్ షేడ్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :

ఏషియన్ పెయింట్స్ ట్రాక్టర్ ఎమల్షన్ గృహశోభ పేరుతో ఒక విభిన్నమైన కలర్ షేడ్ గైడ్‌ను ప్రారంభించిందని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, సిఇఒ అమిత్ సింగ్లే అన్నారు. నగరంలోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన వివరాలు తెలిపారు. ఏషియన్ పెయింట్స్‌లో రంగు అనేది కేవలం అలంకరణ అంశంగా మాత్రమే చూడమన్నారు. భావోద్వేగపూరితంగా, సాంస్కృతికంగా కూడా భావిస్తామన్నారు. ట్రాక్టర్ ఎమల్షన్ గృహశోభ ద్వారా మరింత అర్థవంతంగా మార్చామన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రజలకు ఇది ఒక సన్నిహిత గైడ్‌గా ఉంటుందన్నారు. ఏషియన్ పెయింట్స్? సొంతమైన ఇంటీరియర్ పెయింట్ ట్రాక్టర్ ఎమల్షన్ ఆధునిక ఇళ్లకు అనుకూలంగా, తక్కువ ఖర్చుతో అందుబాటులో ఉండే ఉత్తమ ఎంపికగా నిలుస్తోందన్నారు. రంగు మసకబారకుండా ఉండే లక్షణం, నాలుగేళ్ల వారంటీ వంటి విశేషాలతో ఇది తెలుగు ఇళ్ల డెకర్‌లో నమ్మకమైన పేరుగా నిలిచిందన్నారు. 2000 పైగా షేడ్స్, అనేక ఫినిష్ వేరియంట్లతో ట్రాక్టర్ ఎమల్షన్ వినియోగదారులకు అందుబాటులో ఉందన్నారు. ఈ నమ్మకాన్ని మరింత ముందుకు తీసుకొచ్చేలా గహశోభ గైడ్ రూపుదిద్దుకుందని తెలిపారు. ఇందులో 65 ప్రత్యేకంగా ఎంపిక చేసిన రంగుల కలయికలు కలవన్నారు. గదుల వారీగా స్టెన్సిల్ డిజైన్లు, అలంకరణ సూచనలు, రూపకల్పనలో ఉపయోగపడే మార్గదర్శకాలతో కూడిన సమగ్ర పుస్తకంగా ఇది తయారైందన్నారు. వినియోగదారులు తమ కలల ఇంటిని ఎలా ప్లాన్ చేసుకోవాలి, ఊహించుకోవాలి, డిజైన్ చేయాలో ఇందులో కలదన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు ఏషియన్ పెయింట్స్‌కు ప్రాధాన్య మార్కెట్లుగా ఉన్నాయన్నారు.

చెస్ట్ టోర్నీలో శ్రీ గౌతమ్ విద్యార్థి యశ్వంత్ ప్రతిభ

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : సుశీల దేవి తిప్ సేస్ మెమోరియల్ ఆల్ ఇండియా వన్డే ఛాంపియన్ 2025 చెస్ టోర్నమెంట్‌లో శ్రీ గౌతమ్ విద్యాసంస్థల విద్యార్థి ప్రతిభ కనబరిచారు. ఇటీవల గుంటూరులో జరిగిన అండర్ -15 చెస్ పోటీల్లో చిట్టినగర్ శ్రీ గౌతమ్ విద్యా సంస్థలో తొమ్మిదో తరగతి చదువుతున్న సక్కూరి యశ్వంత్ ద్వితీయ స్థానంతో పాటు నగదు బహుమతిని సొంతం చేసుకున్నారని ఈ సందర్భంగా శ్రీ గౌతమ్ విద్యా సంస్థల కరస్పాండెంట్ అండ్ డైరెక్టర్ ఎన్.సూర్యరావు తెలిపారు. మంగళవారం చిట్టినగర్ లోని స్కూల్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో సక్కురి యశ్వంత్‌కు ప్రశంసా పత్రం అందచేసినట్లు తెలిపారు. కార్యక్రమాన్ని చిట్టినగర్ శ్రీ గౌతమ్ విద్యాసంస్థల ప్రిన్సిపల్ తులసి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులతో పాటు చెస్ మాస్టర్ ఏ రామకృష్ణ పాల్గొన్నారు

అల్ట్రాటెక్ సున్నపురాయి గనికి 5-స్టార్ రేటింగ్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను అల్ట్రాటెక్ సిమెంట్ లిమిటెడ్‌కు ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్, గనుల మంత్రిత్వ శాఖ ద్వారా గుర్తింపు లభించిందని సంస్థ ప్రతినిధి ఎం.కుమార్ ఒక ప్రకటన లో తెలిపారు.. రాజస్థాన్‌లోని జైపుర్‌లో ఈ నెల 7న జరిగిన అవార్డు ప్రదానోత్సవంలో ఈ గుర్తింపులను ప్రకటించారు.అని తెలిపారు ప్రతిష్టాత్మకమైన 5-స్టార్ గుర్తింపును గెలుచుకున్న గనుల్లో, ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్టీఆర్ జిల్లాలో ఉన్న అల్ట్రాటెక్ ఇంటిగ్రేటెడ్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్, బాలాజీ సిమెంట్ వర్క్సులో భాగమైన బూదవాడ లైమ్‌స్టోన్ మైన్ ఒకటి అని తెలిపారు. అతిపెద్ద సిమెంట్, రెడీ-మిక్స్ కాంక్రీట్ కంపెనీ అయిన అల్ట్రాటెక్‌ను పలువురు అభినందించారు తెలిపారు.

మత్తుకు బానిసలైతే డి అడిక్షన్ సెంటర్లో చేర్చాలి

విజయవాడ : వెలగలేరు పిహెచ్‌సి హాస్పిటల్‌లో ఆశా వర్కర్స్‌తో నవజీవన బాలల భవనం సంస్థ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. డాక్టర్ విజయ్ కుమార్ నవజీవన్ ఎన్జీవో ఎమ్‌డి వసంత కుమారి మాట్లాడుతూ మత్తు పదార్థాలకు అలవాటు అయిన వారు ఎవరైనా మీ ఏరియాలో కానీ మీరు ఫాలోఅప్ చేసిన సెంటర్స్‌లో కానీ ఉంటే డి అడిక్షన్ సెంటర్‌లో చేర్పించాలని సూచించారు. వారికి ఉచితంగా వైద్యం చేయనున్నట్లు తెలిపారు. డాక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ నవ జీవన సంస్థ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడంతో చాలా మందికి మేలు జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో మేరీ కిషోర్, పద్మావతి, నవ జీవన నర్స్ సునీత, జక్కంపూడి లెర్నింగ్ సెంటర్ శ్రావణి పాల్గొన్నారు.

